దాసీపన్నా

రాజభక్తికి కడుపు పంటను బలిపెట్టిన విశ్వాసి



కర్త

విద్వాన్ షేక్ దావూద్

సీ॥ తె॥ పండితుడు

ఉస్మానియా కళాశాల, కర్నూలు.

ప్రతులకు గ్రంథకర్త - కర్నూలు.

జ్ఞాన వికసిత పుష్పమై, జాతి సౌర
భమును దిగ్దేశములకెల్లఁ బంచిపెట్టు
అమల మందాకినీ ముద్రణాలయమున
ముద్రణము గన్న నాకృతీ, మురియవమ్మ.

—దావూద్.

నెల్లూరు, 19

మూల్యం : 1-0-

కృతజ్ఞత

ర్య! భారతి భక్తవర్య! నరసింహాచార్య! సన్మిత్ర! యా
ర్య ప్రేమ పురస్కరించుకొని విద్యామోహ మేపార, స
ర్యంబిప్పుడొనర్చి మామక మనఃకావ్యంబునన్ స్నేహ సౌ
ప్రాభవమున్ గడించితివి లోకంబెన్న మున్ప్రొద్దునన్.

డవయ్యా నీ యెడఁద భాసిలు భావము లున్నతమ్ములై
లిమి రక్తియుం బ్రణయ తత్త్వముతోడి విశిష్ట సాహితీ
తంత్రఁదోఁచు, నిన్ను గుణ లోకము మెచ్చుత! భావి గౌరవ
ముఁ దావలంబగుచుఁ జెన్నలరారు భవ ద్యశంబిఁకన్.

రమేరినట్లు పలువురకడ కేగి గడన సలిపినట్టి, వడిముడిఁగొని.
గభరిత సన్నదాది పవిత్రమాచరిత వెల్వారింపఁ జాలినావు,

స్వాతకత దీర నింకఁ బ్రచారకుఁడవు
విప్యకీ పల్కు సత్యమ్ము వినుము సఖుఁడ,
కర్మభూమిని నీవలె నిర్మలముగ
సాహితీ సేవ సల్పెడు జనుఁడె ఘనుఁడు.

అనుపమ శక్తితో సమయమారసి సంఘము మేలుకొల్పి భా
షను వెలఁగొల్పి సజ్జనుల స్వాంతమునన్ గిలిగింతగూర్చు హా
స్య్యయుత సౌకుమార్యము విరాజ ప్రతిభల్ చిగిరించుకీర్తివె
లిస మునఁగాఁడ! నీకు గవుగలించుయశంబు, ననుగ్రహింపుమా.

— షేక్ దావూద్.

పరిచయము

వీర ప్రసవిని భారతభూమి అసంఖ్యాక వీర నారీమణులకు పుట్టినిల్లు. అందు లోను రాజపుత్రులు దేశగౌరవమును కాపాడునిమిత్తము ప్రాణాలనర్పించి స్వాతంత్ర్యమును రక్షించిన ఘట్టములు అనేకములు నానాటి చరిత్రయందు స్వర్ణాక్షరములతో లిఖింపబడి యున్నవి. మనదేశపు పురుషులేకాదు, స్త్రీలు సైతము యుద్ధభూములయందు ప్రబల పరాక్రమమును ప్రదర్శించి శత్రువు చకితులనుగా జేసిన ఘట్టములుకూడ లేకపోలేదు.

మనదేశపు నారీమణులు కేవల సుకుమార పాతివ్రత్యమునకే ప్రసిద్ధి చెందినవారుకారు. యుద్ధములయందును, కళలయందును, విద్యా విషయములందును ఎంతయో ప్రసిద్ధి గడించినారు. సమరరంగమున రాజపుత్రవీరులు మరణించినచో వారి భార్యలు (రాజపుత్ర రమణులు) సహగమన ప్రక్రియ నవలంబించి చితాగ్నిలో దుమికి ప్రాణములర్పించి సహగమన మాహాత్మ్యమును [illegible] వారు. దేశసేవ, రాజభక్తి వారికి [illegible] చెప్పబడిన విషయాలు. ప్రభుభక్తి ఎదుట వారి ప్రాణాలు తుచ్ఛములు. పృథ్వీరాజు సేనాధిపతి సంయమరాయి తన ప్రభువు ప్రాణమును కాపాడునిమిత్తము తన దేహమాంసము ముక్కలు ముక్కలుగా కోసి గ్రద్దల కాహారముగ సమర్పించినాడు.

చనిపోవునపుడు సైతము ఆత్మ కర్తవ్యములను విస్మరింపక అంతము వానిని పాలించెడు వీరుల యశఃప్రతాపముల నెంత వర్ణించినను [illegible] యగును. ఇట్టి [illegible] పుట్టినిల్లు. [illegible] సామ్రాజ్య పత్యములను స్వీకరించక దేశస్వాతంత్ర్యమును కాపాడుటకు తన సర్వస్వము ధారపోసిన రాణా సంగ్రామసింహుని [illegible] భాగ్యము గలదు. ఆ సంగ్రామసింహుని పుత్రుండగు ఉదయసింహుని రక్షణార్థము తన కుమారుని ప్రాణములను [illegible]

చరిత్రమును ఆమె పేర ఉస్మానియా కాలేజి హింది - తెలుఁగు పండితులు శ్రీ షేక్ దావూద్ సాహెబ్ గారు రచించిరి.

శ్రీ షేక్ దావూద్ సాహెబ్‌గారు తెలుఁగు హిందీ రెండు భాషల యందును సమాన పాండిత్యమును గడించి మాతృభాషయైన తెలుగు, జాతీయభాషయైన హింది రెండిటిసేవ చేయుచున్న సహృదయులు. ఈయన ప్రస్తుతము ఉస్మానియా కాలేజిలో హిందీ అధ్యాపకులుగ నున్నను తెలుఁగు నందే మక్కువ యెక్కువ యని చెప్పిన యతిశయోక్తి కాదేమో! హిందీ కంటే తెనుగునకే వీరపారసేవ చేయుచున్నారు.

నేను మదరాసునుండి కర్నూలు వచ్చినపుడే వీరితో నాకు పరిచయము కలిగినది. ఆ ప్రథమ పరిచయములోనే మేమొకరి నొకరము బాగుగ అర్థము చేసికొనుట తటస్థించినది. వీరు వ్రాసిన యనేక రచనలు అముద్రితములుగానే యున్నవి. మా సంభాషణ సమయమున శ్రీ దావూదు సాహేబుగారిలో నాకొక యావేదన కన్పించినది. ప్రతి క్షేత్రములోను వర్గ కుల మత భేదాలు తీవ్రరూపముఁదాల్చి మానవుని ప్రతిభా వివేకములను గుర్తింపక పక్షపాతములు నిరాదరణాలు విశేషముగా కన్పించు చున్నవి. శ్రీ దావూద్ సాహేబ్ గారు స్వాంతః సుఖాయదృష్టితో ఎన్నియో రచనలుచేసిరి. వారికి వానిని ఎక్కువ ప్రచారము చేసికొనవలయునని యభిలాష లేక పోవడమే యింతవరకవి యముద్రితములై యుండుటకు కారణములు కావచ్చును.

ఈ పుస్తకమునకు పీఠిక వ్రాయుమని నన్ను కోరుట ఆయన యుదారత కావచ్చును. తెలుఁగు సాహిత్యములో విశేష పరిచయము లేక పోయినను ప్రవేశమునియు నున్నదిగదాయని వారు నన్ను పరిచయ వాక్యములు వ్రాయు మనిరి.

ఈ ఖండకావ్యము -దాసీ పన్నా- లోని కథా వస్తువు పఠితృ లోకమునకు చిరపరిచితమే యాయినప్పటికి వీరి రచనాశైలి భావ చిత్రణము

కావ్యమున కొక క్రొత్తరూపమును కల్గచేసినవి. విషయమున కనుగుణ్యమగు ఛందస్సు వాడబడినది. వనవీరుడు ఖడ్గము ధరించివచ్చి, విక్రముని సంహరింపగా రాణివాసమున బయలుదేరిన యాక్రందనము పన్నాధాత్రి హృదయము నెట్లు కలవరపెట్టినదో కవి చక్కగా వర్ణించినాడు.

పన్నాధాత్రి మనంబు శీఘ్రగతి కంపంబందె నా రోదనల్
విన్నంతన్, వనవీరు డాత్మగత విద్వేషాగ్నికిన్ విక్రమున్
గొన్నాఁ డాహుతి రాక్షసాంశగల యుగ్రాకారుండు తా నిప్పు డి
చ్చిన్నారిన్ సమయించి యాప్పఁగలఁడా చిచ్చంచు నూహించుచున్.

మఱొకచోట మానవుని మరణమును ప్రకృతి నైజగుణముగ చిత్రించినారు. శబ్దముల పొందిక, భావ ప్రవాహము ప్రశంసనీయమైనది.

ఈ వసుధాతలాన జనియించిన ప్రాకృత కర్మజీవికిన్
జావు ఘటిల్లు, నిక్కమిది, క్షత్రియజాతికిఁ జెప్పనేల నిన్....?

పన్నాధాత్రి ఉదయుని ప్రాణములను రక్షించి నిజపుత్రుని గోలుపోయినది. ఆమె రాజభక్తియొకట పుత్రవాత్సల్యము, ప్రేమలు [illegible] మాతృ హృదయమెట్లు విలపించునో వర్ణనాతీతము. '[illegible]' అను సిద్ధాంతము ననుసరించి మృత్యువు మానవుని నీడ వలెనే జన్మించినప్పటి నుండియే వెన్నంటియుండునని తన హృదయము న[illegible]కొనుచున్నది. కాని పుత్రవియోగ మామె కోమల హృదయమును విదీర్ణము గావించినది. తన నిస్సహాయతను తెల్పుకొని విలపించినది. ఆమె విలాపమునకు [illegible] కరగిపోయినవి.

నా యాత్మం బరితాపము న్నిలిపె యన్నా! పోయినావీవు, నీ
యాయుష్యమ్మును నిల్పలేని యసమర్థాంగింగదా నేను, నా
హేయ స్థైర్య మనిష్టముం జరుపనౌనే యిప్డు దుఃఖింప, శ్రీ
ద్ధా యోగీంద్రుని నిన్ను గోల్పడితి పంథ్యాత్వమ్ము ప్రాపింపఁగన్.

కావ్యమునకొక క్రొత్తరూపమును కల్గచేసినవి. విషయమున కనుగుణ్యమగు ఛందస్సు వాడఁబడినది. పనవీరుఁడు ఖడ్గము ధరించివచ్చి విక్రముని సంహరింపగా రాణివాసమున బయలుదేరిన యాక్రందనము పన్నాధాత్రి హృదయము నెట్లు కలవరపెట్టినదో కవి చక్కగా వర్ణించినాఁడు.

పన్నాధాత్రి మనంబు శీఘ్రగతి కంపంబందె నా రోదనల్
విన్నంతన్, పనవీరుఁ డాత్మగత విద్వేషాగ్నికిన్ విక్రమున్
గొన్నాఁ డాహుతి రాజసాంశగల యత్క్రూరుండు రా నిప్పుడి
చ్చిన్నారిన్ సమయించి యాప్పఁగలఁడా చిచ్చుంచు నూహించుచున్.

మఱొకచోట నూనవుని మరణమును ప్రకృతి సైజగుణముగ చిత్రించినారు. శబ్దముల పొందిక, భావ ప్రవాహము ప్రశంసనీయమైనది

ఈ వసుధాతలాన జనియించిన ప్రాకృత పర్మజీవికిన్
చావు ఘటిల్లు, నిక్కమిది, క్షత్రియజాతికిఁ జెప్పనేల నిన్....?

పన్నాధాత్రి ఉదయుని ప్రాణములను రక్షించి నిజపుత్రుని [illegible] ఆమె రాజభక్తియెదుట పుత్రవాత్సల్యము, ప్రేమలు [illegible] మాతృ హృదయమెట్లు విలపించునో వర్ణనాతీతము '[illegible]' అను సిద్ధాంతము ననుసరించి మృత్యువు నూనవుని నీచ పథమున జన్మించినప్పటి నుండియే వెన్నంటియుండునని తన హృదయము [illegible]. కాని పుత్రవియోగాగ్ని ఆమె కోమల హృదయమును [illegible]. [illegible] తెల్పుకొని విలపించినది. ఆమె విలాపమునకు [illegible] పోయినవి.

నా యాత్మం బరితాపము న్నిలిపి యన్నా! పోయినావిప్పు, నీ
యాయుష్యమ్మను నిల్పలేని యసమర్థాంగింగదా నేను, నా
హేయ స్థైర్య మనిష్టమున్ జరుపనౌనే యిట్టు దుఃఖింప, శ్రే
ష్ఠా యోగీంద్రుని నిన్ను గోల్పడితి సంధ్యాత్వమ్ము ప్రాపింపఁగా.

ఈతని పాత్రల మనస్తత్త్వమును బాగుగ నాకళింపు చేసికొని చక్కగా చిత్రించినాడు. పతివ్రతాధర్మ మహిమవలనపతి ప్రయాణము సాగించు సన్నివేశమునందలి రచన వర్ణనాతీతము. ఉదయుని ప్రాణరక్షణము కొఱకు భూపతులను [illegible] కోరుటలో నామె గొనర్చిన కృషి యింతింత కాదు. తన ఆశయసిద్ధికై రాజుల కృప నాకాంక్షించి వారితో నిట్లు విన్నవించుకొనుచున్నది.—

భావి యుగమ్ములం గురు సభా భవనమ్ముల దర్పదీప్త నీ
పావన నామమున్ దలఁచు భాగ్యము నట్లు సవరించుకోఁగదే
దేవతలన్న వారె జగతీతలనాథ! గ్రహించి యీ ప్రతి
జ్ఞా విధమున్ గూరఁగొని శాశ్వత కీర్తి గడింపు మో నృపా.

మన్యు మన్యు వెలిగిన్నవమి, విజయసత్తమి వర్ణన లపూర్వములు. వర్ణనోచితభాష, వినసొంపైన శైలి యీ కావ్యగత విశేషములు. భారతీయ సంస్కృతి విశేషాల నటునటు స్మృతికి దెచ్చుచు కవి యందులోనే వర్తమానమును దర్శించు చున్నాఁడు. శాంతరస ప్రధానమైన యీ కావ్యములో శాంత, కరుణారసములు గాఢగూఢముగ ప్రసరించు చున్నవి. కావున కావ్యశోభ మఱి మఱి యినుమ డించినది. కవి ప్రాచీన సంప్రదాయమువైపు మొగ్గు చూపినటుల కనిపించును. అది సహజముకూడ. కవి సంప్రదాయములు, భావనలు తన కవిత్వములోఁ బ్రతిబింబించునుగదా! ఇందుల కుదాహరణము

సీ॥ "ఒలికించి నాఁడేమొ" అను పద్యమునందు

గీ॥ జగతి వైష్ణవమాయా ప్రచార మిట్టి
దనుచు వైపుల తెలిఁగించు మనసుకలిగి

జాతీయ భావములను కవి చక్కగా చిత్రించినాఁడు. రాజు స్వార్థచింత గలవాఁడై పరిణామమును గమనింపక దుశ్చరిత్రుఁడైనపు డేభావములు ప్రజలలో వ్యాపించునో చక్కగా చిత్రింపఁబడినవి. వర్తమాన యుగమున కనుగుణ

సర్గమును అందులో ప్రతిబింబింప జేసినాడు. నవయుగ ప్రభావము కవితా వస్తువుపైబడుట సహజమేకాదు స్వాభావికముగూడ. మఱియుఁ స్వాతంత్ర్య యుగపు ప్రభావ పరిణామములు నేటి సాహిత్యములో విశేషముగ గనుపట్టును. అట్టి మహాయుగ పరివర్తనము ఈ కవిపై మాత్రమేల ప్రసరింపక పోఁగలదు? వనవీరుని స్వభావ గుణగణాలను ఈక్రింది సన్నివేశములో కవి చక్కఁగా చూపించెను.

భోగాల మేడలో రాగాల గోనలో
నిద్రలో మునిగెడు నీటుకాఁడు
మిత్ర ప్రశంసకు క్షాత్రతా స్ఫురణకు
గడు గర్వమందెడు పడుచువాఁడు
పరదాల మధ్యలో సరదాల జాలులో
హర్షించి తిరుగాడు షౌకుకాఁడు
భ్రమరంబుగతి మనోభ్రమ సన్యకాంతల
వలపింప మురిపించు వన్నెకాఁడు

తనకు జగమున సాటిలేరనితలంచి, వెనుకముందు లెఱుంగని వేటకాఁడు
విధి వశుండగు నవ్వనవీరుఁ డప్పుడు, రాజసేనలకుం జిక్కె నోటుదరిగి.

వనవీరుఁడు చేజిక్కిన తరువాత సామంతులు ప్రజలు చివరకు కుసుమసింహుఁడు కూడ నతనికి ఘోర కఠోరశిక్ష విధింపవలయునని యూహింతురు. కాని యా మంగళమయ సమయమున ప్రాణదాతృత్వముకూడ కట్టిపెట్టుట తగదని పన్నాధాత్రి కోరును. సభాసదులందఱు అతనిని వదలిపెట్టుట పాముకు పాలు పోసిన చందంబు కాఁగలదని చెప్పినను, వినిపించుకొనక, క్షమా గానము నాసర్చును. అందులో కవి యీనాటి నవయుగపు ప్రధాన సిద్ధాంతమును ప్రతిధ్వనింప జేసినాడు. ప్రాణదాతృత్వము [illegible] హింసింపక యహింసా సిద్ధాంతము

ననుసరించి హృదయ పరివర్తనము కల్గించుట భారతీయ సంప్రదాయము. నేటి యుగధర్మముకూడ. ఈ యుగధర్మమును అక్షరాలా పద్యాలలో ననువర్తింప జేసినాడు కవి. నేటి పంచశీలములలోగూడ నిదియే ప్రతిధ్వనించు చున్నది. ఈ ధర్మమే యానాడుకూడ మన ప్రజలలో నుండెడిది. భారతీయ సంస్కృతి, సభ్యతల విశిష్టత యిదియేగదా? ఈ భావాలను కవి చక్కగా పోషించినాడు. కవి హృదయములో యుగధ్వని ప్రతిధ్వనించును. అదియే లేఖినిద్వారా కాగితముపై అంకితమగును. ఈసత్యాన్ని గ్రహింపనివాఁడు కవి తన ధర్మమునే విస్మరించిన వాఁడగునేమో, అందులకే కాఁబోలు కవి గుండెలలో యుగలక్షణాలు విశేషస్థానము నాక్రమించినవి.

నే డయాచితముగ ధాత్రి నేర్చినట్టి శాంత్యహింసల పాఠముల్ శాశ్వతముగ భారతావని వ్యాఖ్యలం బ్రబలుగాత జగతికీ త్యాగ మాదర్శఁ చరితయగుతః

మఱియొక యుదాహరణము చూడండి.

> జగతిని సుప్రసిద్ధముగ శత్రులఁ జంపుట రాచబాట, నీ
> యుగమున సాధుపంథను బ్రయోగ మొనర్చితివమ్మ నేడు ప్రాఁ
> బగ విడి యాత్మశత్రువుల ప్రాణముతీయక యాదరించుటే
> తగునని భావి భీతి పరితాపము మాన్పుము భారకోటికిన్.

ఇట్టి వెన్నియో యుదాహరణ లీయవచ్చును. పద్మాధాత్రి త్యాగమయ జీవితము సర్వదా ప్రశంసనీయము. ఇట్టి కథావస్తువును గ్రహించి శ్రీ షేక్ దావూద్ సాహెబుగారు కేవల చారిత్ర కాధారములనే గ్రహించి యైతిహాసిక సత్యములకు ఎక్కువ ప్రాముఖ్యము నిచ్చినారు. కాల్పనిక ఘట్టాల నెక్కువగా చేర్చిన చరిత్రకు అపకారము జరుగునని వీరి యాశయము కావచ్చును. వీరి కృతి తెలుఁగు సాహిత్యాకాశమునకు ఒక ఉజ్జ్వల నక్షత్రమై భాసిల్లగలదని నే నాశింతును.

కర్నూలు
సెప్టెంబరు 1956.

ఇట్లు
బాల శౌరిరెడ్డి.

షేక్ దావూదు సాహెబ్.

అంటే చిన్నప్పటినుంచి నాకు ధర్మవ్యాధుడు గమనానికి వస్తాడు. అతడు కసాయి అంగట కౌశికునికి కామ్యార్థాల కానుక యిచ్చినట్లే, యితడు మొదట నెల్లూరు వీధులలో తనకు దినబత్తెమిచ్చిన కిల్లిబంకులో, కృష్ణ రాయలు భువన విజయములో పేరోలగం తీరినట్లు - అధ్యయన అధ్యాపనముల జరిపి - నీతితోగూడిన మనుగడ మాన్యమని ప్రకటించి పండితుడైనాడు.

ఆ గోష్ఠులలోనే తెనుగు సంస్కృతము హిందీలలో పండితుడైనాడు. తాను ఆర్జించినది పూర్తిగానిచ్చి పెంచుకొన్నాడు. ఆయనను పుట్టిన గురుదక్షిణలు దండములే. ఈయన వేదం వేంకటరాయ శాస్త్రులవారికి - మాపూరిలో అధిక సంఖ్యాకులవలెనే ఏకలవ్య శిష్యుడు. శాస్త్రిగారుమాత్రం వేలుఅడిగిన ఒజ్జగాదు.

ఈ సాహెబును — పండితుడు, కవి, ఉపాధ్యాయుడు, పెద్దమనిషి అని అనుటకంటె ఇస్లాం హిందూ సంస్కృతులు సంగమించిన సరిత్తు అనుట లెస్స. ఈనదిలో పాండిత్య దురహంకార నక్రములులేవు; అల్పవిద్యాపరిశోష్యాత్మశ్లాఘావలేపన కల్లోలములు లేవు. యమునవలె నిర్మలత, గంగవలె గభీరతలు యీయన బుద్ధి వైభవ ధునీ జీవనములు. ఈయన విద్యా భూషణమునకు వినయసంపద వన్నెపెట్టినది.

విమర్శనాతైక్ష్ణ్యమునందుగూడ మనసుకందనీయని పొదుపరి. గుణగ్రాహి పక్షపాతి. మంచికి మొగమాటపడే మనస్సు. విద్య కడుపునింపక పోయినను, బహుకుటుంబ పోషణభారము గ్రుంచుచున్నను, ఆ కుచేలునికివలె పదిమందు

అటుకులకు ఐశ్వర్యముల ప్రసాదించే స్నేహితుడు లేకపోయినను, ఉన్న కాస్తలో సగౌరవంగా, యాచ్నాదైన్యమునుపొందక, తోడివారిలో సగౌరవముగా ఉపాధ్యాయుడగుట యీయనకు అలవడిన ఒక గారడి. ఈ యుక్తిని నిగూఢ శిష్యకోటికి నేర్పమని మాకోరిక.

స్వాశ్రమార్జిత ప్రజ్ఞావంతుడైన యీయన-చెట్టుపేరుచెప్పుకొని కాయలమ్ముకొను ప్రాపులేకున్నను, ఆత్మ ప్రత్యయంతో యింతవాడై, ఒక కళాశాల పండితుడై కవియైనాడంటే విద్యార్థులకు మార్గదర్శిక జ్యోతిగా వెలయగలడు.

హిందూ వేదాంతంలోపూరి, ఇస్లాం సంప్రదాయములలో నానిన, సమన్వయ మతము యీయన హృదయమంతా నిండియున్నది. రామకృష్ణపరమహంస వలె–సర్వమతముల మార్గములు సర్వమానవ సౌమనస్యమున, ఒకే జగత్పతి ప్రాంగణపు చదుకమున కలిసియున్నవని కనుగొనిన పరమయోగి అగుటచే, రామ రహీముల సేవాతత్పరమైనది యీయన విశ్వమానవ హృదయము. పారసీక రూమీ సూఫీమతము, కృష్ణచైతన్యుని వైష్ణవప్రేమ, కబీరులో కలిసి పారినవని గుర్తించి, ఆ ప్రేమ మతమును ఆరాధించి, హిందూ ముస్లిం మత సామరస్యమును అనుభవించు ఆత్మవిశ్వాసి. కాబట్టే యీయనకు హృదయ పీఠాధిష్ఠానదేవత సాయిబాబా అయినాడు.

హిందూధర్మ పక్షపాతిఅయ్యు స్వధర్మ పరిత్యక్తుడుగాడు. ంధ్ర ఆభారతీ ఆరాధన లౌల్యుడయ్యు పారశీక ప్రతిపత్తులకు వెలిగాలేదు.

కాబట్టే హిందూ ఐతిహాసిక కథనమున, తన కవితను హిందూ పుణ్య స్త్రీగానే అలంకరించినాడు. మన మర్మముల-సంప్రదాయముల తెలిసి, హిందువుకంటె హిందువై కవిత అల్లినాడు. ఇందు యీయనకు తోడు మధుర కవి క్రైస్తవ జాషువా ఒక్కడే.

మొగల్ పాదుషా కాదగిన దారా, మల్లిభరాం మొదలగు పరిణితహృదయుల కొలవుకూటమున కూర్చుండదగిన తెలుగు సాహెబు యీ పండితకవి.

—దా సీ ప న్నా—

ఈ పరిచయ వాక్యముల తదనంతరము రసవత్తర కావ్యము—స్వార్థత్యాగ చిరంతన చిహ్నము – పన్నా చరిత్రను చదివినచో, కావ్యమేగాక కవిగూడ ప్రత్యక్షము కాగలడు.

ఈ సాధువునకు వీరరస పర్యస మెట్లబ్బెననిన—కవిబ్రహ్మ తిక్కనను చూపు నేమో! పన్నా కతను ఏరుకొనుటలోనే యాకవి ప్రవృత్తి గోచరించు చున్నది.

ఇంతవరకు మనకు పరిచయమైన వీరరసము సంకుచిత స్వార్థప్రేరనము. రాజ్యకాంక్ష రమాకాంక్ష వీరులను ప్రేరేపించినది. రాజరాజు రాజ్యమిచ్చి యుండిన అభిమన్యుడు ఒళ్లు విరుచుకొనియుండడు. పరరాజులు పైబడ నిచో రాజపుత్రుల రక్తనాళములు అగ్నితరంగితములయి వుండవు. కావు ననే మనపెద్దలు శౌర్యం శ్వపదచేష్టిత మన్నారు. కడుపునింపుకోను పులి ఎంతకేని తెగించునుగదా. అందులో మనవారు రంభకౌగిలి - అ చిక్కటి కుచకుంభ మర్దన ఆశలు కల్పించుటచే సరిక నరుకుడుబడ నల్లలో యాదినారు మనవీరులు.

మనవారి పూర్వ శౌర్యగాథలలో లోకశ్రేయముగాని, నిష్కామసేవగాని లేవు. పైబడిన ప్రబలశత్రువు ఖడ్గధార ఎదుట పరమో—పట్టాభిషేకమో అని శౌర్యో పేతులైరిగాని, పరమో పారతంత్ర్యమో అని అసువుల బలిపెట్టిన నేటి కొందరు దేశారాధకుల పన్నె—వాసి యీకథలకు లేదు.

ఏకతాల మరుభూమి అయిన రాజస్థానమున సాహసోపేత గాథలు- మోడుల చిగిర్చ చేయగలిగినవి కలవు. కాని స్వార్థరహిత – చరితలో పన్నా దాసి త్యాగమును దరియునవే లేవు. క్షణచిత్తులైన స్వాములను ఊడి గము చేయుట విన్నాము, త్యాగములుచేయుట ఆలించినాము,

కాని, సంశయావృతమైన భవిష్యత్తుకు—నిజ గర్భఫలమును ఆహుతియిచ్చే పాత్ర అటు భారతముగాని, యిటు షేక్సుస్పియరుగాని సృష్టించలేదు.

ఉత్పాదించిన యోగము పరిహారము. కాని యిపిరిగాదుగదా. కర్ణుడు అభిమన్నన అప్పుడీప్పను పోరి, జానెడు నేలనైనకొరక ఆత్మ బలిదానమిచ్చినాడు. సన్నా మునుక్కుపచ్చులారని, ఆశలుచూపే నాలుకలేని పసికందుకొరకు కొడుకును కంఠ్లయెదుట సరికించుకొన్నది. ఇది మానవచరిత్రను అపూర్వము.

తనపుట్ట భవిష్యత్తును నిజ బావిరాజును బలిహరమిచ్చినది! ఈ కథా వస్తువు వాపూడు కవితకు తగినది.

కవిత్వము ధారాశుద్ధ, అర్ధగాంభీర్యము, శయ్యా విలసనములతో తదనుకూల ఘట్టములలో సొసురూప రసమును ఒప్పినది. శిష్ట సంప్రదాయమున. నిష్టుష్టముగ నడచినది కావ్యము.

కథా సందర్భద్యోతక సహజ ప్రకృతి వర్ణనలతోబాటు, మహాశిల్పి చెక్కిన కళాఖండములవలె నున్నవి మనోభావ వర్ణనములు. వీరిచూపుట పుస్తకం సాంతంగా చదువుటే.

ఇక సహృదయులు పఠన నుపక్రమించుడు.

సంగానని
నెల్లూరు

మరుపూరు కోదండరామరెడ్డి.

పరిచ్ఛేద క్రమము



కృతజ్ఞతలు

నా కృతికి మందారమాలయను నామము లభించుటయు, బహుపెద్ద శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారి కృతికన్యాకాంత యాకర్షణీయమైన సుందరాలంకారము లొసఁగుట నా భాగ్యము. దాదయుత ప్రసాదము గదా!

అనన్య హృదయులును, బహుగ్రంథ రచయితలు రసిక మాన్యులైన శ్రీయుత బాలశౌరిరెడ్డి (సాహిత్యరత్న) గారు అడిగినదే తడవనే యీనా కృతికిఁ బరిశీలించి విశ్లేషించి భూమిక ననుగ్రహించిరి.

రసికా హృదయాగ్రగణ్యులు, కవులకుఁ జేయూఁత నొసఁగ నిత్యముబలాటపడు అమృతహృదయులు మిత్రులు నగు శ్రీ నీలా నరసింహారెడ్డి బి. ఎ. గారు తలపెట్టినన్ని నా కావ్య శైలాషి నేపథ్యమును వీటి రసిక సమాజమునకు దర్శనమిచ్చియే యుండదు. వారి మానసిక శారీరక నిత్య పరిశ్రమయే యీకృతి బయల్పడుటకు మూలము. వీరల కందఱకుఁ గేల్మోడ్చి నేను వినయ పూర్వకముగ ధన్యవాదముల నర్పింతును.

మిత్రులు పరిచయులు సాహిత్య ప్రణయులు శ్రీ నీలా నరసింహారెడ్డిగారు తలపెట్టిన యీ యుదార కార్యమునకు సాహిత్యసేవకు ధన సహాయమొసఁగి తోడ్పడిరి. రాయలసీమయందు ప్రశస్తమిది మాత్ర విషయము. కావున మే ముభయులము వారికిఁ బ్రత్యేకముగ హృదయ పూర్వక ధన్యవాదము లర్పింతుము.

—గ్రంథకర్త.

దాసీపన్నా

ప్రథమ పరిచ్ఛేదము

ప్రతిదాసము

౧

మానససీమ నీర్ష్యలకు మందిరముం బొనరించి, ద్రోహముం
బూనెడు సూర్యవంశజ తమోగుణులార! నికృష్టవిద్విష
త్ప్రాణసఖులార! మీవికృతదర్పము రేపు హరింతునన్నటుల్,
భానుఁడు పశ్చిమాశఁ జొరబారె నుదగ్రమహోగ్రమూర్తియై.

౨

రాజు తొలంగ రాజ్యము నరాజకముల్ గలుగుండునట్టు న
వ్యాజ, తమస్వినుల్ ప్రబలయోగమునన్ దెసలాక్రమించి, హృ
త్తేజము నిర్విశేషముగ దేశమునం బలిపించి, ఘోరదీ
ప్తోజితభానులై నిజనిషాదతఁ జాటెను మన్నుమిన్నులన్-

3

సకలదుష్కర్మ హృత్సఖ్యాతం బాటించి
దాగియుండిన గుహాతతిని విడిచి,
తారకానేత్రతాఁ గ్రూరతం బ్రకటించి
పాశవౌద్ధత్యంబుఁ బాదుకొల్పి,
పాపపుణ్యములత్రోవల నేకమొనరించి
యాత్మకాళతకు విఖ్యాతి నెఱపి,
తస్కరప్రభుత కుత్సాహంబు సమకూర్చి
స్వైరిణీ సంచారసార మొసఁగి,

దశదిశాళికి నాత్మావతారమహిమ
దుర్ణయమ్మున కొకగొప్ప నిర్ణయమ్ము
చాటి, నిజపరిపానా చతురరచన
నంధకారము ప్రకటించె బంధురముగ.

४

అదిభయదోగ్రవేళ, తమయంతిపురిం గలహమ్ము మెఱఁగ దు
ర్మదభర రాజపుత్రకసమాజము కత్తులు వేటలాడఁగాన
హృదయుఁడు దాదిపెంపుడయియుండెను; విక్రమునాత్మగ[illegible]
విదితుని బందిచేసి వనవీరుఁడు శాసనమ్ము చే సిరాజిలెఁ.

౫

విక్రముని బందిగావింప వెఱగుదోఁచి,
యుదయుఁ బోషించు పన్నాయు నొదిగియుండె;
ముందువెనుకలు గనరాక మ్రుందునట్టి
యంతిపురి గుప్తచరవాసమయ్యె నకట!

౬

అన్నదమ్ముల యసువుల నప్పగింప
రాజకులమున జనియింప రాకుసుండు,
ధాత్రిపన్నా సుధాసమ తనువుదాల్చి
సాంగ నరపాల వంశరక్షణ మొనర్చె.

౭

ప్రత్యహమ్ముఁ శిరమ్ముపయి స్వామికి నన్నము మోయు భృత్యసా
హిత్యపరుండు రాజకులమే నిజదైవముగా భజించు సం
స్తుత్యచరిత్రుఁ డార్త్రపరితుష్టుఁ డహంకృతి దూరుఁ డవ్యయ
ప్రత్యయమూర్తి,నాయి,నయభక్తుల నాఁడును దెచ్చె బోసముఁ

౮

తనకు నుదయునకు నోఁగిర
మును గొనితే,నంత ధాత్రి ముదమందుచు వ
స్త్రాస సలుపఁ జందనోదయు
లనుమతిమెయి నారగించి రానందముగన్.

౯

తూఁగుటుయ్యాలపై హంసతూలికాగ్ర
శయ్యసవరించి యుదయుని శయనమునకుఁ
బట్టిమంచానఁ జందను పాన్పమర్చి
యుభయులఁ బరుండఁబెట్టు నాయువిద మిన్న.

౧౦

ఆవలఁ దనకని విస్తరి నన్నమింతి
తానెవడ్డించుకొని తినంబూని, యాచ
మించి తొలికబళమ్ము నుమ్రింగి, మలి క
బళము నెత్తెమనింతలోఁ బ్రకృతిమారె.

౧౧

యామంబొండు సమాప్తమంచు ఘంటికా యంత్రమ్ము ఘోషించె, సు
గ్రామాంతఃపురి భీషణస్థితుల నార్తధ్వాన కల్లోలముల్
ప్రామెన్ రోదసియం దొకుమ్మడిగ, సంభ్రాంతోగ్ర దిగ్దంతి ప్రస్ఫుర
స్తోమోద్విగ్నత సంకులించె, భయసందోహమ్ము సంఘర్షణన్.

౧౨

గొల్లుమను రాణివాసపు
టెల్లాంత్రపు విలాస మొక్కటుగ సరసన్
కల్లోలంపడి గుండియ గి
భిల్లమునన్ విన్నయంత విలపించె నిటుల్.

౧౩

పన్నా ధాత్రిమనంబు శీఘ్రగతి కంపంబందె నారోదనల్
విన్నంతన్, వనవీరుఁడాత్మగత విద్వేషాగ్ని కిన్ విక్రమం
గొన్నాఁడాహుతి; రాక్షసాంశగల యక్రూరుఁడు, తానిప్పుడి
చ్చిన్నారిన్ సమయించియార్పఁగలఁడాచిచ్చంచునూహించుచున్.

౧౪

ఏకలింగేశ, నాపాపమేమి తండ్రి?
నొక్క కబళంబు తినఁగంటి నోగిరమ్ము,
శ్రుతికి విన్పించు నేడ్పులు సొదలు, నింక
ముట్ట నన్నము, నాపని ముగియుదనుక.

౧౫

అన్న నటఁజంపి, యనుజ సంహారమునకుఁ
బాపి, వనవీరుఁ డల్లదే పయనమయ్యె;
రక్తధారాంతఃపురమ్ము నాయకునికిపుడు
ఘోరనరకప్రపంచమై గోచరించె.

౧౬

హాయిగా రాజభోజన మారగించి,
తూగుటుయ్యెల శయనింపఁ జాగినాఁడు,
క్రాంతిపురికొల్పి తమవారి ఖడ్గధార
తన్ను బలిగొనుటెఱుఁగ కీపిన్నవాఁడు!

౧౭

పొంచినవాఁడు నేఁడిటు లపూర్వజయమ్మును గొన్నయట్లు భా
వించెనొయేమొ, దుష్టవనవీర హఠాత్కృత రాజహత్యలం
గాంచిన రాణికోటి భయకంపితయై దురపిల్లసాగె, నా
వంచకుఁడింక సాంగనృపవంశజులం గని రూపుమాపఁడే!

౧౮

అకటా! గుంటలు బెండువారు వికృతవ్యాపాదముల్ పన్ని యే
భకులన్ రాజులఁ బొట్టవెట్టుకొను గూఢక్రోధవిద్వేష వ
ర్తకసందోహము గోముఖమ్ముగొను వ్యాఘ్రాలున్న యట్లుండె, నే
టికి విశ్వాత్మకుఁ డిట్లు వక్రగతి సృష్టింపంగ నూహించునో?

౧౯

అవిరళభీతిచిత్త గృహమందు వెలుంగఁ గలుగుచున్న యా
యువిద మనఃప్రపంచమున కొక్క యుపాయము గోచరించుచున్
వివిధవికారముల్ దుడిచి విస్ఫురితం బ్రకటించి, సాంగభూ
ధవసుతు మేల్మిదుస్తులను దాఁదొలఁగించె నిమేషమాత్రలో.

౨౦

అన్నా రాజకుమార, యీయుడుపులే హానిం బ్రదర్శించు నా
సన్నాహంబున వచ్చు దుర్మదఘృణాస్వాంతుడు గర్గొన్న సం
చు న్నే నిత్తరిఁ దీసితిం, గొడుగువచ్చుంగాక యేసమ్ముతో
నున్నం, బ్రస్తుతమింతమాత్రె, మదియుండదూకన్ దీర్ఘాంతముల్.

౨౧

కన్నపుత్రునికన్న మిన్నగాఁ గడుపున
　　　డాచి కాపాడిన దానసేను,
తలిదండ్రి వాత్సల్యముల నెఱుంగనివా డి
　　　తండని వ్యథనందు దానసేను,
అనుదినాలంకారమునకు లోపమొకింత
　　　రానీక కై సేయు దానసేను,
ధాత్రిక ర్తవ్యంబు తలదాల్చి మాతృతా
　　　ధర్మంబు గుర్తించు దానసేను,

నీవె సర్వస్వమని నమ్మి, సేవసలిపి
మాతృపితరులను మించిన మమతతోడ
నర్షపట్కము పోషించి వరలుసేను,
నీయుడుపు లిప్డు తీసితినే కుమార!

౨౨

ఉడుపులుదీసి బాలకున కూసిరియూడెమలీల గంపలో
బడుకొనబెట్టి, నిద్రగొనుపాపకు భద్రమటంచుఁ బల్కి, యా
ప్పడ(తున విస్తరాకులను బైపయిగప్పియు నాయినెత్తిపై
తడఁబడుచున్నహస్తములఁ దానిడి చేతులుమోడ్చియిట్లనుక్:-

౨౩

'ఓయమ్మ, యుదయు రక్షణ
కాయంబున్నంతదనుక కాదనకుమ, యీ
హేయ దరిద్రశరీరము
పోయి, యశముదక్కెనేని పొమ్మనవలెన్!

౨౪

'తరములనాటినుండి గుటిదప్పని ప్రానికతో, సిసోదియా
గురుతర వంశరక్షణ మకుంఠిత సాహసమొప్ప సల్పు ని
ర్భరగుణవీర, నాయికుల పావన, నిర్మల ధర్మమర్మ సం
గర నయధీనిధీ, వినుము కాలవిపర్యయ ఘోరదుష్కృతిన్.

౨౫

'కాలము కాళిరూపమున గావరముం బ్రకటించి, యాత్మదు
శ్శీలతఁ జాలువార్చి తెఱచెన్ ముఖగహ్వర, మింతచేసి యి
బ్బాలుని మ్రింగవచ్చు, మనపావనధర్మము రాజవంశ ర
క్షాలయముం బొనర్చి, భువి శాశ్వతకీర్తి గడింతమింకపై.

౨౬

'ప్రాణముతీపి మానవపరంపర కంద్రదది సత్యమైన నా
ఘ్రాణమొనర్పఁగావలదె గౌరవభావము త్యాగబుద్ధి యీ
మానవజన్మమెత్తిన సమాజము నీవు గ్రహింపుమయ్య, నీ
ప్రాణువులంధరించి పరమార్థ యశోధనముల్ గడింపఁగన్,

౨౭

'మన్ను మిన్ను లేకమై విరోధించిన
బాలు విడువనన్న ప్రతినగొనుము,
నిర్ణయమ్మె భావినిశ్చయ మెప్పుడు
సార్థకంబొనర్చు సాహసులకు.

౨౮

'ఈకమనీయ సాంగధరణీంద్ర తనూభవుఁ బ్రోవ నేగుచో
నీకు భయంబులేదు, పద! నేనరుదెంచెద నింతలోన, నా
యాకృతిగొన్న యాశిష మహత్కవచమ్ము ధరించియున్న నీ
కేకాలయుక్ ఘటిల్లదన, నేటికి సాయము, పొమ్ము సోదరా.

౨౯

'శ్రద్ధాదేవి మనఃప్రసన్నత దయా శాంత్యగ్ర భావాప్తగా
ఢార్ద్రత్వంబు తురంగలింప, విమలస్వాంత ప్రభూత ప్రజా
బద్ధప్రీతి రహింపఁ, గార్యచతురత్వంబొప్ప, భావాశయాల్
సిద్ధింపం బ్రకటింపుమా ప్రభుగతస్నేహంబు మత్సోదరా.

౩౦

'కలకాలంబు చరిత్రకారులు భవత్స్వైకార్య మాదర్శముగ్,
అలఘుత్యాగము సంస్మరింపఁగలరన్నా, భావి మేవాడ రా
జుల ప్రాజల్ తొలి నీకు నబ్బుతఁ, గవీశుల్ మాగధుల్ నీప్రశం
సల్ గావింతురుగాత! మియ్యది భవిష్యద్వాణిరా సోదరా.'

౩౧

పన్నామాతృ పవిత్రహృజ్జనిత దివ్యప్రేమ సౌజన్యవా
ణి నైన్నజాద్భుత విశ్వసనవ్యమృదు సందేశమ్ము నాలించి, యం
త న్నాయీకులపావనుండు దయ భద్రంబైన గంపెం గిరా
న నేర్పుల్ వికసింపనెత్తికొని, యాజ్ఞాపాలకుండై చనెన్.

౩౨

అనుదినమాతఁడట్లుదయమున్నము దెచ్చుట, భుక్తశేషముం
గొనిచనుట గ్రహించి, యనుఁగుం బరిచారకుఁడీతఁడన్ తలం
పున సరిక్రొత్తహెచ్చరిక పూనక గానక మిన్నకున్న య
య్యనువు నెఱింగి, నాయి చనె నచ్చటఁబోటి గభీరభావుఁడై.

33

నరపతి పుత్రుఁబంపి, వసనంబుల సూనున కిష్టి తొడ్గి, యు
బ్బురమగు గుండె నిబ్బరము పూని, పరుండఁగఁ బెట్టి భావిభీ
కర పరిణామ దోహలవికారము నల్లు యడంచి, యీశ్వర
స్మరణమొనర్చుచు న్నలుదెసం బరికింపఁదొడంగెఁ ధాత్రియున్.



దాసీపన్నా

ద్వితీయ పరిచ్ఛేదము

ధాత్రికాహూతి

౧

తనమూకల్ యమభృత్యులై నడువ, హస్తన్యస్త ఖడ్గ ప్రభా
వనధుల్ దిక్తతిఁ గప్పఁ, గశ్మలత భావంబందు వర్తింప, మో
మున బీభత్సతఁ బ్రజ్వలింప, నిరయ ప్రోద్భూత కాళాకృతిన్
వనవీరాంధుఁ డఖర్వ గర్వయుతుఁడై వచ్చెం గ్రుధోద్రిక్తుఁడై!

౨

చనుదెంచి, ద్వాఃకవాటము
ధ్వని యొదవఁగఁ బగులఁదన్ని, దడదడ నడలన్
వినువిఱిగి పడెడు వడువున
ఘన గర్జాసదృశ నినద కంఠధ్వనితో—

క.

'పన్నా! యుదయుం డెక్కడ?'
నన్న, శరీరమునం గంప మలముటచేఁ, గ
న్నన్న నిజసుతుని జూపెను,
గన్నుల దుఃఖాశ్రు పటలి గ్రమ్ముకొనంగన్.

శా.

క్రోడంబం దుపవిష్టుఁడైన తలఁపోఁ, గ్రాగున్ దృష్టిఁ గగ్గోసంచుఁ దాఁ
గ్రీడాలోలుని బాలు నన్యులకుఁ బేర్కొంపజూప వాంఛించు, న
ల్లాడుం బిడ్డకు జబ్బుగల్గు నెడఁ బథ్యంబుండు నమ్మాత్ర, నే
జాడంగానక యాత్మపుత్రు కరసంజ్ఞం జూపె నాఘూర్ణితన్.

సీ.

మాతృవాత్సల్య నిర్మల లోహకవచ ర
క్షా ధైర్యమున నిద్రగనెడు వాని,
మాత్సర్య మోహ దుర్మాయాదు లెఱుంగని
యొక నూత్నజగము నందున్న వాని,
శత్రు మిత్రాది దుష్టప్రేత ఘాతుక
భేదంబెఱుంగని పిన్నవాని,
ఉయ్యాలయో తల్లి యొడియో గద్దెయటంచు
నెంచి కూర్చుండెడి హర్షమున వాని,

సకల మనముల క్షేమ సస్యములఁ బెంచు
జలదరూపుని, కల్యాణముల కోటారు,
బాలచంద్రునిబోలు డింభకుని జంప
విచ్చుకత్తిని నవ్వున వీరుఁడెత్తె!

౬

లేతచివురుల వడగండ్ల ఘాతమాడ్కి-,
కోకిలల గూట దుమికెడు ఘూకమట్లు,
ఔర్వమో కాలుజిహ్వయో యహియొ నాఁగ
బాలు గళమున వ్రాలెను బదనుకత్తి.

౭

అకటా! దుర్మతి యాసురంబు, శిశుహత్యా పాతకంబేల శూ
ర కలంకా? వసవీర, మాతృజన గర్భక్షోభ గల్పించి, పా
తకఘోరంబును వరించె విక్రముఁడు, చిత్తంబందు నీవట్టి కో
పకలంకంబున బడవన్న మాడ్కిఁ గరుణార్ద్రం దెల్పె నార్తధ్వనుల్.

౮

అమ్మా! యిచ్చితిఁ జచ్చితిం గనుమటం చల్లాడు నబ్బాలు రుం
డమ్ముం బాసి మొండెము తుండెతుండెములయి పడ్డం ధాత్రి, నప్పట్ల ఘో
రమ్మౌ తీరునఁ బారఁజూచి, నిజధైర్యశ్రీ వికారింప, దుః
ఖమ్ముద్రేకము క్షోభ సంఘటిలుచున్ గంపించి క్రోధమ్మునన్.

౯

తనయు రుండమ్ము ముండమ్ము ధాత్రిఁబడిన,
యంత చిందిన రక్తస్రవంతి చూచి,
శోకదేవత గర్భాన శీకరించు
క్రోధమో యన, నాధాత్రి గోచరించె!

౧౦

పెదవులు గంపింప దుది మొదల్ దెలియక
దిగభ్రమింగు నా యన్న తీరుగాంచ,
రోష వేగమ్మునన్ భీషణ క్రోధమ్ము
అవయవమ్ముల నాట్య మాడుచుండ,
అశ్రుపూరమ్ము రక్తాపగనాఁ బార
శుభ్ర శోకాబ్ధి దిక్కులను ముంప,
సిదిలిన క్రొమ్ముడి చెదరిన ముంగురుల్
ప్రళయ కాలాభ్రమై పరిఢవిల్ల,

రుండ మొకచేత, బాలకు ముండ మొకట
బట్టి గర్జించి, పటపట పండ్లుగొఱికి,
హుంకరించుచు దూకుచునున్న పీర
నారి దానవమర్దిని నాఁగఁ దోఁచె!

౧౧

కని కుపితోగ్రరూపమును, గాతరత న్వెనుకాడి, ధాత్రి గీ
మును విడి, తత్క్షణంబ రణభూమి జయంబును గొన్న మేటి వీ
రునిగతి హర్ష మోహ సుకరుండయి పోయెను; వంతదక్క దు
ర్దినములు దుష్టబుద్ధుల కదృష్టములై కనుపట్టు టబ్రమే!

౧౨

తలఁగని శోక భీకరతఁ దాలిమి దూలుట వీక్షతుంట ల
ప్పాలఁతుక కేల నెత్తుకొనిపోయి, నదీజలమందువైచి, య
శ్రులు గురిపించి, గర్భగత రోదనలం దిగఁద్రావి, ధీర ని
ర్మలముగఁ బారు నేరువిన మానముడించి వచించె నీక్రియన్:-

౧౩

'పాపము రాక్షసాకృతిని, బావన డింభక, నిన్నుబ్రమింగెఁ దా
నీ పగిదిన్, విశేష మిఁక నేగతి దీనికి వ్యాఖ్యచేయఁగాఁ
దోపదు; కాలగర్భమున ద్రోహము రూపరెనేమొ, యట్లుగా
కీ పతితోగ్రదేశము గ్రహించునె శాంతిని సామ్యవాదమున్?

౧౪

'నూటికినూడి దిక్కులకుఁ జేతులుసాచి
　　యల్లాడు నా వికలాంగికన్న,
పుట్టి పుట్టకమున్నె పట్టిని గోల్పోయి
　　యూర్తిఁగుందెడు పురిటాలికన్న,

తలిదండ్రులు గతింపఁ, దనవారు పగఁబూన
దెసలేక వెసఁ గుందు నిసుఁగుకన్న,
సంగ్రామమునఁ బుత్ర శతము కాలునిఁజేర
వాపోవు నంధ దంపతులకన్న,

నిన్ను గోల్పోవు కతన విపన్ననగుట
మిన్నయగు దుఃఖ మిప్డు నాకున్నదన్న,
యారిపో దెన్నఁ డిట్టి శోకాగ్ని, హృదయ
భాగమును మాడ్చు దావంబు పగిదినుండు.

౧౫

'ఈ వసుధాతలాన జనియించిన ప్రాకృత కర్మ జీవికిం
జావుఘటిల్లు, నిక్కమిది, క్షత్రియజాతికిఁ జెప్పనేల? నిన్
బ్రోవఁగలేని దుర్బలత బొందితినే యని నామనంబు నా
నావిధ చింతలం జివుకు, నాయన, నాదురదృష్ట మేమనన్.

౧౬

'ఎన్నఁడో యుద్ధభూమి నశియించుట లభ్యము, నాఁడు నీవుఁ బో
రున్నె? యొకింత శాశ్వత మహోన్నత ధార్మికలక్ష్య సిద్ధి సం
పన్నుఁడవై గదా యిపుడు ప్రాణము లర్పణ చేసినావు! నా
చిన్నియనుంగ, నీ వమృతజీవివి భావి చరిత్ర ఘోషించున్.

౧౭

'క్రూరులు ద్రోహచింతనపరుల్ తమ వ్యూహముపన్ని పూర్వ సం
స్కారము రూపుమాపెడు ప్రచార మొనర్చెడువేళ దుర్విధి
ప్రేరణ మన్యజాతులకు వెక్కసముల్ ఘటియింప, దానితోఁ
బోరొనరించి నా యనుఁగుఁ బుత్రక, ప్రాణములిచ్చి తీరెదల్.

౧౮

'వికటోద్రేకము, రాజమందిర భవద్వేషమ్ము, విచ్ఛిన్న సాం
ఘిక తేజమ్ము, పిశాచరూపమున మ్రింగె న్నేడు క్రోధమ్మునల్;
ప్రకృతి ప్రేమ విశిష్టచిత్తుఁ గపట వ్యాపార నష్టాత్ము డిం
భకు సాధు ప్రతిరూపు మ్రింగుటయెనుమ్మా! ఘోరపాపంబగుల్.

౧౯

'ఎన్ని మహత్తరాశ లుదయించినవో భవదీయ చిత్తమం
దన్ని నిరాశలై యసువు లట్టుల గొన్నవి చిన్నికూన, నీ
యున్నతి రిత్తవోవఁగ నిజోహాలకుల్ బలి యిచ్చుటీ చితో
డున్నతికా యటన్న తఱి నున్నదె యుత్తర? మో కుమారకా.

౨౦

'నా యాత్మం బరితాపమున్నిలిపి యన్నా, పోయినావీవు, నీ
యాయుష్యమ్మును నిల్పలేని యసమర్థాంగింగదా నేను? నా
హేయ స్థైర్య మనిష్టముం జరిపె నౌ నే యిష్ణు దుఃఖింప శ్ర
ద్ధా యోగీంద్రుని నిన్ను గోల్పడితి వ్యర్థంబయ్యె జన్మంబికన్.

౨౧

'ఇంతకుం బూర్వచరితల నిట్టి త్యాగ
శీలు రుండరు, మనదె విచిత్ర చరిత,
ముం దికెవ్వరు మనవలె మందికొఱకుఁ
బ్రాణ మర్పణచేయ రప్పా, నిజంబు!

౨౨

'అవని మేవాడ రాజ్య మున్నంత దనుక
చందనా, నీవు ప్రజల యర్చనలఁ గొనుము;
త్యాగ హృదయుల లోక మున్నంత దనుక
ప్రథమ పూజల నేనింకఁ బడయఁగలను.

౨౩

'అరుగుము స్వర్గభూమి, కట నారయుమీ మన వీరభాగి మా
యిరుగున గుల్మవీథి మన యేలిక సాంగుఁడు గావవచ్చు; నీ
వరిమురి నిచ్చటం జరిగినట్టి విషాదచరిత్రఁ దెల్పు మా
పరమపవిత్ర వీరుఁడు కృపామతి నిన్ గవుగింటఁ జేర్చఁగన్.

౨౪

'ఏనాఁ డేటికో రాణివాసమునఁ బ్రత్యేకాగ్ని జృంభించి చి
త్తానన్ రాజి, సమస్త మానస సుహృద్భావమ్ములన్ మాడ్చి, వి
జ్ఞాన ప్రజ్ఞను బూదిసల్పఁ బ్రళయ క్రౌర్యమ్ము లేకత్ర స
జ్ఞాన క్రోధలతోఁ బరస్పరము చాఁ జంపంగ నుంకించెనే,

తే||

'అరుల గుండెల గ్రుమ్మి కఱకు ఖడ్గములతోఁ
దమవారి కంఠముల్ తరిగినారు,
సమరభూమిని జేగు క్షాత్ర తేజోవహ్ని
నంతఃపురమ్మునం దార్పినారు,
విజయలక్ష్మిలు కీర్తి భజయింప మనువారు
కుల లక్ష్మి శాపాబ్ధిఁ గూలినారు,
శత్రువాహినుల సంక్షయమొట్టు పేర గో
ప్రజలు వంశము గూల్పఁ దారినారు,

ఆత్మశౌర్యము వెలిభూమి కరుగనీక,
రాణివాసాలఁ బ్రకటింపఁ బూనినారు;
నీవు విడిచిన మేవాడ నిక్కమిపుడు
క్రూరగమై శాంతి దూరమై ఘోరమయ్యె!

మత్త||

'ఆ రాజ్యచిత్తి పిరి విక్రమ కళా వ్యాపారముల్ బ్రుంగుటన్
సోదరుల వాసిన కోటభాతి మదిలో శోకించు చిత్తోద్భవురిన్
వారలున్ క్రూరులు వంశనాశకులు ద్వేషుల్ గూడి క్రూరమ్ముగా
నారలున్ విక్రమ సంహరించి యుదయుం డానాయుర్గదా వంసఁగన్!

౨౭

'అబలకు ధాత్రికిన్ జన సహాయ పరంపర లెట్టులబ్బు? మ
త్ప్రబల పరాక్రమ ప్రకృతి భగ్న మనోరథ గాకతస్సదం;
చపలత నూహసల్పి చరితార్థతఁ గాంచునె ద్రోహి? యాత్మ [illegible]
వబలము నమ్ము మానవతపస్సు వృథాయగునే నృపాగ్రణీ?

౨౮

'కూరిమి ధర్మబుద్ధి యనుగుం గృపలేని నికృష్ట దుర్మద
క్రూరుఁడు క్షత్రవంశమునకుం బ్రళయాగ్నివలెఁ జనించి, చి
త్తూరు పురమ్మునెల్ల నిజ దుష్టచరిత్రల నింపెనా, డహం
కారి సదావ్రతుండు నరకంబున గూలఁడె నేటి యాపటన్!

౨౯

'వక్రశీలురఁ జంపు పరాక్రమంబు
యుక్తమగు గాని, వనవీరుఁ డుగ్రబుద్ధి
తన శిరంబున నిప్పుకల్ గొనెడుభాతి
నుదయుఁ బరిమార్చ నెంచుట యోగ్యమగునె?

౩౦

'మాయలు పన్ను దుర్జనుల మర్మములం గనిపెట్ట నేరకున్
హాయిగ స్వప్నవీథుల విహారము సల్పెడి [illegible]
యాయెలఁ బండియున్నతఁడు, నుద్ధతిమైఁ [illegible]
శ్రేయనకమ్ము [illegible] చిన్నగు [illegible].

౩౧

'రాజపుత్రుని రక్షించు ప్రతినఁ గొన్న
నా జనని, నన్ను వనవీరు నగ్నఖడ్గ
మునకు బలియిడె; నీకది వినుచుకొలఁకు
మేను దిగనాడి వచ్చితి నో నృపాల!

౩౨

'అని మన సాంగ భూవరు సమక్షమునన్ వివరించి పల్కె మో
తనయ, మహాత్ములుం బ్రభులుఁ దత్పరతం గనుమాడ్కి నీ వొన
ర్చిన యుపకారము, బరులు చేసిన ఘోరము, తల్లి త్యాగమున్
విని త్రిదశాదములందు వనవీరుని దిట్టుచు నిన్ను మెచ్చఁగన్.

33

'తావక నిత్యకీర్తి వసుధాతల సీమల నిండుచుండె; నో
పావన చందనా, పుడమి పాలురకుం దొలి యిచ్చినట్టి తే
జో విభవైక గౌరవము సత్వరమే గడియింపఁ గల్గితీ
భూవలయమ్ము త్యాగమయ బోధల నిన్ను స్మరించు గావుతన్!'



దాసీ పన్నా

తృతీయ పరిచ్ఛేదము

పరివేదన - ప్రతిన

౧

తారకానేత్రముల విప్పి ధాత్రినఁజూచు
కష్టతర యాతనల జాలిగుమర నరసి,
గగన మారాత్రి తుహి నాశ్రుకణము లొల్చె
నానుభూతిని ప్రకటింపఁ జంద్రమసుఁడు!

౨

పన్న నిజైకపుత్రుని శవమ్మును జూచ్చు నిస్పృష్టనేత్రయై
క్రన్నన నన్నదీ హృదయ గర్భమునం బడినైచి, ఘోర సం
పన్న మనస్కయై తమిని బాధలనొందెడు గాని నామె క
ష్టోన్నత సేవ గూర్తమును నూహ యొనర్చెను ధాత్రినీతిమై.

౩

కలకల నాదయుక్త నిజకార్య మొనర్చెఁ బ్రవాహధార, దు
ర్బలతర వన్యజీవతతి భానమునన్ భయమంది డాగెఁ, గ్రో
ల్పులి తెగనున్న సత్వములు ప్రాని మృగమ్ముల వేటలాడె, గా
ఢ్పులు నెఱిఁగింపిలేన్, జటుల భూతిములుం దిరుగాడె నత్తఱిన్.

౪

పన్నా మనోదుఃఖ ప్రతిబింబమును గొంత
చంద్ర కళంకమ్ము స్పష్టపఱచె,
పూతర క్తిని సానుభూతిఁ జూపినయట్లు
గుహ లంధకారముం గూర్చుకొనియె,
తనచింత భూరుహాత్మల దాచెనోయన
ఛాయల నైల్యమ్ము సంచరించె,
నీడజమ్ములు స్తబ్ధ నిశ్చేష్టతను జూపి
తమ మైత్రి గాఢ సంభ్రమము దెలిపె,

ప్రకృతి సర్వము తన మనః ప్రకృతితోడ
దెసల నీరవ జాడ్యమ్ము ముసరుకొనియె,
సాధ్వి పన్నా హృదంతము జన్మభూమి
దుర్దశనుగూర్చి యూహించి దుఃఖపడియె.

౫

సమయము సావకాశముగ సంభవమైనెడ నాత్మ నూర్మి భా
వములకుఁ దావొసంగును, స్వభావమునే కలగించు భ్రాంతి క
ష్టముల స్మరించు దాన వికటంబగు మానసమందు బుద్బుద సం
భ్రమముల జీవి నిత్యము తరంగితుఁడై యనుభవించు నందఁడే!

౬

ఈ యవినీతి నా హృదయమింత కలంచెడు, భావి భీతి చే
దా యరి రాడ్గళమ్ముల సదా దునుమాడెడు సాంగ భూసతీ
మాయురె, గుర్తెఱుంగరె యమంగళమిష్టొనరించు వీని నా
ధీయుతు కీర్తిమూర్తి తలద్రెళ్ళగ నేయరె, నేట చేపటన్.

౭

ప్రమదలఁ జిట్టిపాపలను బాలుర వృద్ధుల నిస్సహాయులన్
ద్రుమముల గొడ్డట న్నరకు తోయమునన్ ధృతి సంహరించు ని
ర్మములకు దేవుఁ డీగడఁగు రౌరవయాతన జ్ఞప్తియున్నచో
భ్రమపడి యిట్టి దుష్కృతికి బాల్పడు వ్యక్తులు సంభవింతురే?

౮

ఓయీ, యుదయుఁడ, నిన్నున్
బ్రాయము రానట్టి పిన్నపాపను బ్రోవన్
గూయిడ రాజులకడనుం
బోయెద శరణమ్ము నేను బుద్ధి జనింపన్.

౯

ద్రోహిసమూహ మిప్పదన ధూర్తత్వమునఁ జంపనెంచి యా
వ్యూహముఁ బన్నెనయ్య! సుమనోజ్జ్వల రాజకుమార, వారి వి
ద్రోహము నీ వెఱుంగవు, విరోధులఁ గానక నిద్రగూరు నీ
స్నేహము దెట్టిదో యుదయసింహుఁడ, చందనుఁడిచ్చెఁ బ్రాణముల్!

౧౦

బలదర్పంబునఁ గత్తిఁ బూని, గురు గర్వ గ్రంథియై క్రోధకుక్
బలిఁయై నవ్వనవీర దుర్మదుఁడు చంపంగల్గెనే? తాను దు
ర్బల నంతఃపురిఁ గాని యుద్ధమున క్షత్రాణింగదా నేను నా
యాలఘు ప్రేమను వజ్రముక్ సలుపలేనా? నిన్నుఁ గాపాడఁగన్!

౧౧

వీరత కేమిలోటు? వనవీరుఁ డదెంతటివాఁడు? వాని సం
హార మొనర్చి నే ప్రజల కద్భుత శాంతిని గూర్చనే? కుమా
రా, రసపుత్ర పూర్వజ పరాక్రమశక్తులఁ దోడుగూర్చి, సం
స్కార రతిన్ భవజ్జనకు సంపద నీకు ఘటింప నెంచితిన్.

౧౨

సతత వాత్సల్యంబు జాల్వార్చి పోషింపఁ
దలఁపు గొన్నట్టి నీ తల్లిలేదు,
అఖిలార్ద్రితను నీకు నర్పించి మమతలం
దలడిల్లునట్టి నీ తండ్రిలేదు,

ఆత్మరక్తమె తమ్ము(డంచు మించిన ప్రేమ
నరసి పాలింప నీ యన్న లేడు,
రాజపుత్రుం డితండు రక్షణార్హుం డటంచు
పరికించు పాలిత ప్రజయు లేదు,

దిక్కు దెస గలవాడవై దిక్కుగనక
శోక సంతప్త భావ నిస్తులత తోడ
శత్రువుల మధ్య జిక్కిన సాంగపుత్ర,
నిన్ను బన్నాయె రక్షించు నిక్కమింక!

౧౩

కొడుకుం జందను నేడు నీ కొఱకునై గోల్పోతి, నే నింక నె
న్నడు నేరీతిం దపం బొనర్చియును గాంచన్నేర్తునే వానిం, జొ
ప్పడదే నాటికి సత్య నిత్యమగు రూపంబైన నేమాయె; నా
కడుపుం బంటవు రాజపుత్రుండవు నిన్ గాపాడితిం జాలదే!

౧౪

అకటా! యార్తుల రక్షణార్థ సతత వ్యాసంగులౌ ధర్మ శా
సకు లీ ద్వేష పరస్పర క్రుధకు హింసాకాండకుం బాసి, నీ
తికిం దానంబు గతించు టే యగును జింతింపంగ; నీనాటి కీ
వికట ప్రాభవజన్మ వీరజన తోర్వీం బూది గావింపదే!

౨౫.

అరి శిరమ్ముల జెండి ఖరఖడ్గమున రక్త
ధారలం బ్రవహించు ధీరమూర్తి,
దీనులం గాపాడు దీక్ష రాష్ట్ర స్వతం
త్రత నిల్పఁగన్న మేధాబలుండు,
క్షతగాత్రుఁడయ్యు దక్షతఁజూపి శత్రులం
దునిమి దిగ్జయము గాంచిన ఘనుండు,
ముగలు సామ్రాజ్యముం బగఁబట్టి సాధించి
గుండెలలో నిద్ర గొన్నవాఁడు,

కాళికాశక్తి వరములు గన్న మేటి,
యేకలింగుని తన మదిఁ హితముతోడఁ
దృప్తిపఱచిన నిష్ఠాగరిష్ఠ చరితు
పుత్రుఁడవు, నిన్నుఁ బ్రోవగ పోవుటెట్లు?

౨౬.

ఎవని విశిష్ట వీరతయె యిఖ్భవనోద్భవ రాజవంశ గౌ
రవమయి వెల్గె, స్వర్గత పరాక్రమ మూర్తులె వాని దోస్సము
ద్భవ మహదుగ్రశక్తిని సదా వినుతించిరో, యట్టి సాంగ భూ
ధవ సుకుమార! నీ కిపుడు దైవగతుల్ విపరీతమాయెనా!

౧౭

ముగలుల పేరవాహిని సముత్కటవేగ మహోగ్రబుద్ధి నీ
జగమును ముంచు, క్రోధమునఁ జాగెడిచో బడబాగ్నిలీల ప్రిం
గెఁగఁ దలకొన్న సాంగ జనకాంతుఁడు నాదు కృతార్థుఁడు పటుచే
మిగిలిన క్షత్రసంతతి ప్రమేయమొనర్చునె వాని యాత్మకున్ ?

౧౮

తామస మాతరించిన, ప్రతాపము లారిన, క్షత్ర తేజముల్
భూమి మణంగినం, బ్రకృతి భూతులు క్రుంగిన గ్రుంగుగాక, సం
గ్రాముని వంశ రక్షణము గౌరవహేతువు గానఁ దాగ్యము
క్షేమకరంబు నాకుఁ, బరికించెదఁ గొంకక యుక్తి సిద్ధమున.

౧౯

అదియొక యుగ్రమోహము తమంతట తాము సహించు మున్న దు
ర్మద భర రాజపుత్రులు పరస్పర వైరమునం బరేత రా
ట్సదనము చేరి, దేశమును శత్రుల పాలొనరించినారు; నే
డవియును నేదు, గౌరవు లహంకృతి మై ఋణము చేయుచున్నవే!

౨౦

అతీతమగు వచ్చక మహో ప్రభావయాగ్నులు నాస్తి, ...
వాడు సమస్త భూపులు సభాంన శత్రులు మాచ్చనీమఁ గ
పాడిన పేరసింహుఁడు కృపాగుణుఁడు దార్త శరణ్య సిద్ధులు
క్రీడన తత్పరుం డెటుగరే మన సాంగుని, గౌరవుండనే!

౨౧

హృదయస్పందనముగ్రి మోహముసందన్నీ వ్యాప్రయత్నింపఁ, గ్రూర దురాశాశ్వయుగంబు దుర్వికృతిమార్గంబందు వర్తింప, దుర్మదుఁడై కన్నులు గానరామిఁ ధన సారథ్యప్రథా గర్వ దోహద రాత్రించర దుస్స్వభావ విలయాహంకారు ద్రుంపం దగున్.

౨౨

యముని చేతుల బడ్డ తమ ప్రాణపతుల ర
క్షణసల్పు గురు సీర వనితలుండ,
అగ తెంపమును జెందు తరుణాన మగలకు
ధైర్యంబు సమకూర్చు తరుణులుండ,
క్షతిగాత్రులౌ నిజపతుల సద్యస్సేవ
మూర్ఛదేర్చిన సుధామూర్తులుండ,
ఘోర సంగరభూమిఁ జేరి శత్రులఁ గ్రుమ్మి
జయము గొన్నాకిమిసే జనములుండ,

వారి చరితముగల క్షత్ర వంశజాతి
స్తన ధాత్రిని, మాబాబు సరిసిప్రోవ
విఫలనగుదునే? తప్పక సఫలనగుదు—
నిష్ట మియ్యది యేకలింగేశ్వరునకు!

౫౭

అనితర భీషణ ప్రభవ యాతన తాప్రవిలగ్నచిత్త సం
జనిత విచారసంశయ విష ప్రశయాగ్నిఁ దపించి, భావి జీ
వన పరిజ్ఞాహామోహా సముపార్జిత దోహలతం గృశించు నా
యనఘ వినీతి సంస్మరణ వార్ధయుతం బొనరింపు మీశ్వరా!

౫౮

కాల విపర్యయ ప్రచుర కంటక దృశ్య వికృష్యమాణ శో
ధాలయ దీన మానవ హృదంతరలీన విశిష్ట సత్కృపా
పాలక! వర్తమాన శిశుపాలుని నివ్వసవీరునుండి మ
త్పాలితపుత్రు సాంగ నరపాల తనూజుని బ్రోవుమా ప్రభూ!

౫౯

నేనొక మాతృదేవతను, నిక్క-ము కాని, బాలమ్ము లేని నా
తో నిరతాచ్యుతంబయిన దుర్భర కార్యము ప్రా[illegible]న తం
డ్రీ, నరలోక శీకర పరిస్థితి చిత్రముగాఁగఁ దోచు నీ
[illegible]నను బ్రోచి రాజ్యమునకుం [illegible]

౬౦

మానస సద్విచారముల మాపి, నిరంతర దుర్విచారముల్
పూనిక బోధసల్పి గురు పుణ్యులఁ బాప పథాల [illegible]
యా నటనై వికారముల నద్భుతగీతులఁ [illegible], లో[illegible]
జ్ఞాన విశేషముల్ దుమపఁజాలిన దానవి, [illegible]!

౨౭

పాపవిధాయకంబు పరతత్త్వ విచార వినాశకంబు, సం
తాపకరంబు మోహాభరితంబు విషాద నిదానకంబు శ్ర
ద్ధాపథ భంజకంబు నరధర్మ గుణ ప్రళయంబు నేఁటి నీ
ప్రాపు సమస్త సద్గుణ విపాటన హేతువు నిక్కమో కలీ!

౨౮

అరులకు దక్కకుండఁ, శుభమార స్వతంత్రత నిల్పుకొన్న మా
పురవరమందు నీకుఁ దలముంగలదే నిలువంగ? నేఁటి క
బ్బురముగఁ జేరినావు నిజ మోహము నంతిపురిన్ వెలార్చి ప్రో
ద్ధురతఁ ప్రదర్శనల్ సలిపి, త్రుంతువె స్నేహ పవిత్ర వల్లికల్!

౨౯

పాపము రూపవహా ప్రళయ పర్వత మత్తటిఁ గూలఁ, జిత్తూరీ
భూపుఁడు సాంగుఁ దన్నుకొని, ప్రోచెను రాజకులమ్మునెల్ల, నీ
ప్రాపు నశింపఁజేసె నాఁ డిపుడు సట్టితి వంతిపురిన్ మహోద్ధతిన్;
నీపని సాగునేని శయనింతురు రాజులు మృత్యు శయ్యపై.

30

నీకిఁక, ప్రజ్ఞను జాటితిన్ విజయవాణిం బేరు ప్రమోగింతు, న
ష్టాంతన్ రాజులకెల్ల నంతిపురి దాస్యంబబ్బుట న్నేఁటికిన్;
ప్రాత స్వాంధ్యకుఁ బూర్వమీ నికట భూపశ్రేష్ఠులం జేరి, శ్ర
ద్ధా తాత్పర్య విశిష్టవై శరణు స్వాంతప్రీతి సాధించెదన్.



దాసీపన్నా

చతుర్థ పరిచ్ఛేదము

స్వాత్మ పాలన

౧

వీరతఁ జూపినాఁడ 'వనవీరుఁడు ధీరుఁడు శూరమూర్తి' నాఁ
బేరు గడించినాఁడ, మన విక్రమునిం జెఱసాల లోపలన్
ఘోరముగా వధించితి వృకోదరుఁ డాబకుఁ జంపుమాడ్కి, ద్రో
స్వైర మెలర్ప భావి నృపుఁ జంపితిఁ, గ్రోధశమించె నిత్తఱిన్!

౨

రాజకుటుంబ గౌరవ మరాజకముం బొనరించి, మానసో
ద్వేజకరంబుగాఁ బరిభవించుట మజ్జననీ మతల్లి మీ
రాజును సంహరించితిఁ, బరాక్రమముం బ్రకటించి నీతికిం
భాజనమైన నా హృదయభావము స్పష్టముగా వచించితిన్.

౬

శ్రీ విరాజ్ఞాణ శీతలసేని పుత్త్ర
వర్యుఁడగు వనవీరుఁ డవార్య శౌర్య
ధుర్యుఁడై క్రోధబూను శత్రువులఁజంపి
ప్రభుత నెలకొల్పె మేవాడ రాజ్యమందు!

౭

తనకుం దోఁచినలీల నేగుచుఁ బ్రజాధర్మాన శాసింప నే
రని యా విక్రము సంహరించితిని, మీరల్ నేఁడు గుర్తించి నన్
వనవీరు న్నృపుఁడంచు భక్తి గత విశ్వాసంబుఁ జాల్వార్పఁ గ
ల్గినచో మీకు సమస్త సౌఖ్యములఁ గల్పింతుం గృపాదృష్టితో.

౮

సాంగుని వంశముం దుడిచి శాశ్వతనాశముఁ గూర్చినాఁడ, నా
నంగడమింక రాజ్య సుఖ భాగ్యము గన్నగులం గ్రహించి రా
జ్యాంగము లప్రమత్తదశ నంది యథావిధి సాగునట్లు దీ
నంగల పాళెగాండ్రు భయ నమ్రతలం బ్రకటింపఁగాఁదగున్.

౯

లేనిపోని వివాదముల్ పూని పెంచి
చేసిఁ, దమ వంశ నాశమ్మునే వరింత్రు
ముందె ప్రకటించితిని, లేదు సందియమ్ము;
సంశయింపదు వనవీరు సాహసంబు!

౭

ననుఘృంజేయక ధిక్కరించి గురు దర్పంబూను సామంత భూ
పుని రాజ్యంబు హరింతుఁ, బ్రాణములతోపున్ రోసి యుద్ధంబునం
ర్చిన నిర్వంశమొనర్తు, నావల దయార్ద్రశ్రీఁ జూప నావంతి; నే
ననవీరుండ గ్రహింపుఁ డీ ప్రతినలన్ వాక్రుచ్చితిన్ మున్నుగా.

౮

మరుమాటాడక కప్పమిచ్చి, భయ సంభ్రమ స్వాంత భాగ్యర్మ తో
త్పరులై నిత్య మదాజ్ఞ సల్పుటకు నుత్సాహంబు చూపింపఁగాఁ
చరణంబియ్యది గాన, మానస పునీతమ్ముం బ్రతిజ్ఞా క్రియా
నిరతిం జెల్పఁగ రెండు మార్గమనుచు మన్నీల న్నిర్మూలింపుడున్.

౯

భయమొక యంతరంగమని పల్కుట సత్యము, దానఁజేసి సం
శయ, మది యొకట్టి పెట్టునఁ బ్రజాహృదయమ్ముల వ్యాకులం గదసి
ర్దయమెయి బాధపెట్టు, భయదమ్మయి ప్రాణముగ్రామునకల్
హాయమును గట్టిపెట్టిన మహాత్ముల నద్ది కలంప నగ్గొకో!

౧౦

నా రాజ్యసీమ సొంగుని
పేగెత్తి ప్రశంస సల్పు వీటికి సప్తసే
క్రూరముగ మొత్తి నా తర
వారికి బలియిత్తు ననుచుఁ బ్రకటించె నృపుఁడున్.

౧౧

తపసను మాటలేక కడుం దత్తరతంజనుదెంచి, ప్రాకృగాం
ప్రమదగనిర క్షణార్థ నృప హితాస్తుల యుక్తులనాలకించి, 'మీ
యమగులనే భజింతుము, మహాప్రభు సేవకులన్ దయామతిన్
సహింపుడి' పటాంచు వేడ, చనినారు జయధ్వనులన్ ఘటించుచున్.

౧౨

మిత్రముని యాజ్ఞం దలందాల్చి వెతలు మన్న
నా [illegible] [illegible] ప్రహసితముగు
[illegible] ములన్ ప్రతినలు చేసిరన్న
కాలపరిణామ మెట్టిదో కాంచుండయ్య!

౧౩

[illegible] కలికాల మహామహిమ మహాజన భావము నాక్రమించి, నా
నా [illegible] ప్రమాద భావనంబులం ద్రిప్పి, మహాశ తీర్థ్య లు
[illegible] ములన్ ఘటించి, గురుత్వ [illegible] దా రుచిచూపి దానితో
[illegible] మ్మృ[illegible] [illegible] ధర్మ్మలం గూర్చ్చ ప్రమాదతన్.

౧౪

మనుజు[illegible] [illegible] నశింపయి
తన జన్మను [illegible], ధర్మచ్యుతుండై
కనుమూసి ఘోర నరకా
గ్నిని [illegible] కలు[illegible] క్రిమిగతి మాడున్.

౧౫

వనపేరుని చైదమ్ములఁ
గనిపెని మన్నీలు మూరు గాపింపఁగ రా
కనికిఁ, దలలూపి నాటికె
వినయమ్మెచూపి; కొట్టి ఫేరులౌ కనుఁగ!

౧౬

అవని బురుషార్థమునకు విఖ్యాతిగూర్చ
మెలఁగు నరపాలురను సదా వలఁచు రాజ్య
లక్ష్మి, భీరుల విడిపోవు;. నగాత్మ్మమిదియె!
చంచలత యేమొకో? నృప స్వాంతములకో?

౧౭

కఠిన సంగ్రామ రంగముల ముందల నిల్చి
జయ సమారంభముల్ నవడగించి,
భయద సేనావ్యూహ భంజన సమయాల
జన సహస్రకరాల సాయమిచ్చి,
యేకలింగుని మ్రోల మోకరించెడు వేళఁ
బ్రతినతో ధైర్యంబు పొందుకొలిపి,
నిజ చమూతతి కాత్మనీతి నిచ్చెడు తఱి
వాక్కులకుఁ మహా ప్రతిభఁ గూర్చి,

మొన్న మొన్నటిదాక నిత్యోన్నతులకుఁ
దోడునీడగ వెన్నంటి జాడ తెలుపు
పిరలక్ష్మియె సాంగుని వీడి, నేడు
క్రూర వనవీరు మైత్రినే గోరునకట!

౧౮

అందఱు నేకలింగుని దయా ప్రణయంబులఁ గోరుఁ జేను గా
కుం దనియించి మిమ్ము సుఖలీనులఁ జేయఁగడంగినాఁడ మీ
కందులు, మీరు, మీసతులు కందురు భావి శుభమ్ములంచుఁ దా
వింధులుగొన్నమాశ్చి- రణవీరుల సాంగుఁ డనిక్ వధింపఁడే!

౧౯

మంచిది దేవరక్షు కభిమానము చూపెడు నేకలింగుఁ డ
భ్యంచిత వీరమానన సమాదరణుండు విశిష్టతం గృపా
సంచయుఁడై యశేష రిపు సంచయముక్ మడఁగించి మీఁద మా
కుంచి యనన్య గౌరవ వరిష్ఠత భద్రనకుక్ ఘటింపఁడే.

౨౦

ఓహో నశింపఁ దా నెచటికో చనుచున్నది గమ్యమేదో! యే
వ్యూహముఁబన్నగాఁ దలఁచియున్నదో! యేరి సమాశ్రయించి యా
ద్రోహికి బుద్ధిచెప్ప గుఱుతో ననుకొన్నదో! యంతువంతు నీ
కాహరు భర్తృరాలు లమినట్టుల సాగుట చిత్రమింతకుక్!

౫౧

తీవ్రరూపముఁ దాల్చి ప్రతిజ్ఞ తన్ను
నడపఁగాఁ జాగెఁ, గ్రోధ హృన్నయనమందు
నలుసుపోలిక బాధలం గొలుసు చున్న
దన్న, పన్నా మనస్స్ఫటంబులు వెన్నుఁ డా!

౫౨

తనకొఱకుఁగాదు; నారీ మతల్లి పలుకు
త్యాగ మల రాజసింహ మర్యాద నిల్ప
యత్నమొనరించు చున్నది నాత్మశక్తి;
నది యెఱుంగుట ముఖ్యమీ యవసర మునను.

౫౩

గుహాలలో గాండ్రించు క్రోల్పులి గర్జనల్
జనుల కోలాహలమ్మని తలంచి,
భయద కాననగిరుల బహుళ తిమిస్రముఁ
గాఢ బంధుప్రీతిగా వరించి,
బుసకొట్టు పున్నాగ ఘూత్కారములు విని
పుణ్యబోధగఁ జిత్తమున స్మరించి,
కొఱవిదయ్యాల గగ్గోలు నాటకగతి
నవ వినోదమ్ముగా ననుసరించి,

తరలి చనుగాని, వనవీరు వాత్సల్యమునకు
చిగురుకొందిన యూపాటి భ్రాంతివశము;
ప్రేమయమునుగాంచి యిదియొక ప్రణయమనుచు,
నెంచు; నా ధాత్రిచిత్తాన కేది యెదురు?

[illegible]

అవిరళ దుర్నయంబున నిరంతర మారయఁగల్గి యోర్చి, మా
నవజగతి న్నిజాగ్ర కరుణామహిమన్ భరియించుగాన, ని
బ్బునికి క్షమాఖ్య సార్థకము; భూప పరస్పర సంగరాల ను
ద్భవమగు గెల్పు నోటములు ధాత్రి మనస్థిత మోదఖేదముల్.

[illegible]

ఉదయుని రక్షసేసిన నిశోహాలు సార్థకమౌటెఱింగి, య
య్యవసరమున మారుద్రోహి మహాసహాయము ముఖ్యమటంచు సత్కృపా
స్పదమగు పట్టు రాణి ప్రాపయినా పట్టున నచ్చుటడించి పోవు ని
స్పదన గహాస్యముల్ తెలిసెఁబారని యుక్తి సమాచరింపఁగన్.

[illegible]

ఎఱిఁగిసమాత్ర క్షితి వరియించునె? యవ్వనవీరు వంచనల్
జరుగునె? శింభకున్ విషునఁజాలునె ప్రాణములున్న ధాత్రి? య
స్పరిముని నగ్గమనీప నరి భంజనసల్పి చిత్తోడుదుర్గ ని
స్పరుసున శత్రు ముక్తమగుభంగి ప్రతాపముఁ జూపకుండునే!

౨౭

పగయున నట్టిదే తన ప్రభావముఁ జూపఁ దొడంగి నీచులకే
వెగటగు వాక్యముల్ పలికి వేమరు ప్రస్తుత రాజవంశ ప
న్నగమయి పిన్నవానిఁ దగునా సమయింపఁ దలంచుకొంట య
మ్మగటిమి లక్ష్యపెట్టదు సుమా! పరికింపుఁడు మా క్షాత్ర కృత్యముల్.

౨౮

తల నరికింపఁగాఁ గలఁడే వంశద్రోహి
వాఁడెంత? వాని దోర్బల మదెంత?
పన్నా మనశ్శక్తి భంజింపఁ గల్గునే
వాఁడెంత? వాని సత్త్వం బదెంత?
ఉదయసింహుని కీర్తి ముసభి హరియింప
వాఁడెంత? వాని విప్లవ మదెంత?
మేవాడ శౌరతా భానమ్ము హరియింప
వాఁడెంత? వాని కాల్బల మదెంత?

ధర్మరక్షయె మానవ ధర్మమగుట
యబల కాపాడి మగవారి కప్రతిష్ఠ
గూర్చు గావుత, హృదయమ్ముఁ గోర్కె లిప్స
చిత్త గేహానఁ గ్రోధాగ్ని చెంగలించు.

౨౯

పాపౌఘమ్ముక్కనుసీభవించినది మేవాడస్వామి యందిష్టు నా
ప్రాప్తా నీ యుదయుక్ భరించు నర వీరక్షాత్రమే శూన్యమై
యా పేమాసె నటన్న పందనుడి హృద్రోగమ్ముం బుట్టించె నో
రా! పుణ్యాత్ములు క్షత్రవంశజులు లేరా నేడు చిత్తూర్పురిన్.

౩౦

క్షరమ్మై పోయిన క్షత్రజాతి హృదయ స్కందాల సంగ్రామపుర్
దురదల్ నెక్కొన, నూతన ప్రబలశక్తుల్ దీప్తినందన్ యుగాం
తర తేజమ్మును గీలు కొల్పుకొను క్షాత్రప్రేమ వాసింప, భా
స్కర వంశమ్ము సముద్ధరించెదను నిక్కంబింక నా బోధలన్.

౩౧

ధర్మమొనర్చి మానవ వితానముఁ బ్రోచుట చెల్లుగాక దు
ష్కర్మలు [illegible] నరజన్మము వ్యర్థమొనర్చునట్టి యీ
దుర్మన [illegible] ద్రోహిని లోకము [illegible]చేయ స
త్కర్మ [illegible] వినవగాఁ దగు వీని నికృష్ట సంగతిన్.

౩౨

అవసరం బనుకొన్న యప్పుడె శూన్యమునుండి
హేమకణంబులు ప్రీతి నిలకుఁ బ్రాలు,
తమ దాన దాక్షిణ్య సముదితామోద సౌ
ష్ఠవముఁ జెప్పఁగఁ గూప జలములూరు,

ప్రణయమ్ము త్యాగమ్ము ఘనతర క్రమతయుం
బ్రకటింప జలదముల్ వానగురియు,
ఉరు తర దాన శక్త్యౌత్సాహ జీవితం
బొసఁగు మారుతము నేగొప్ప వీచు,

కరుణ మొకమారు పిమ్మట కాశికూప
మొకటఁ బ్రకటించుఁ; బ్రకృతియందను భవము కృతుల
నరయ నీ గుణములు గావె యమృతమూర్తి!
తెలిసికొనగంటి నేటికిఁ దృప్తిగంటి.

33

హాయిగ శత్రువుల్ నిదుర నందెడు సప్పుడు కాననంబునన్
నాయినిఁ దోడు గైకొని యనాథగతిన్ విపదబ్ధిమగ్నయై
తోయుతనై కడుం దిగులుతోఁ జనుచుంటిని; నిన్ను నమ్మి నా
దాయల గుర్తెఱుంగు గుణతత్పర, యీశ్వర, సాయమీగదే!

34

అని తన హృదయమ్మున స
ద్వనిత నిరంతరము దేవుఁ బ్రార్థించుచుఁ దాఁ
జనుచుండె, ఘోర కానన
మున వెను ముందరయ లేమి బ్రోవ్గన రామిన్.

35

వీరకుమారు దుష్ట వనవీరుని ఖడ్గముఁ ద్రుంపఁగా విధి
ప్రేరణ దుర్గమున్ విడి, భవిష్య దుదంతము వెంటనంట దీ
తెఱఁగతి సాంగిపుత్రు నొడిఁ గైకొని, సాగెను ధాత్రిఁగాంచి తా
నా రవి దారిఁ జూపఁగ రయంబున వెల్వడఁ దూర్పు కొండపై.

36

సూర్యు కరములఁ గనుఁగొని ధైర్యమూని
యంకగత బాలుదింపి, యహస్కరునకు
భక్తి విశ్వాసములు మది బ్రస్ఫుటింపఁ
జేతులెత్తి నమస్యలు చేసి యనియె—

37

అరుణుని శోణదీప్తిఁ దమ మూరిసి తేకువఁ గోలుపోయి కం
దరముల దాఁగుచున్నది గదా యది గన్గొను సూర్యవంశ భా
స్కరులు గ్రసింతు రింక రిపు సంచయము న్మరణించు నీతి భూ
వరగిత ఘృణి తేజము లభాగ్యుల పుత్రుల కంతరించునే.

38

స్వర్పతి హర్షింపంగ న
హర్పతి దీపింప, దేవతావళి శుభముల్
గూర్పఁ బురహరుఁడు గోర్కెల
దీర్పఁగ విజయమును గాంచి, తృప్తి వహింతున్!



దాసీపన్నా

పంచమ పరిచ్ఛేదము

రక్షణాన్వేషణము

౧

తోడను సీతలేమిఁ దనతో[illegible] సరు[illegible]పడు నా[illegible] [illegible], [illegible]
ర్వాడకుఁ జేరి, రాజుల సభాభవనమ్మునఁ గొల్వు[illegible] [illegible]
న్నాడని విన్నమాత్రఁ, దరు[illegible] [illegible] [illegible], [illegible] [illegible]
దాపక లోనికేగి, వినయమ్మున మ్రొక్కి [illegible] [illegible].

౨

'నేను క్షాత్రిని, క్షత్రియునేగ [illegible]
రాజపుత్రుఁ [illegible] [illegible] [illegible]
యాత్మ నామం[illegible] [illegible] [illegible] [illegible]
చున్నవాఁ [illegible] [illegible] యున్నవాఁడ.

౬

'సాహస ప్రజ్ఞ శూరతా ప్రతిభ నరసి
సాహసాది విశేషమ్ము సూహచేసి
యాశ్రితా నిన్నుఁ జేరితి, నార్యవర్య,
నన్ను రక్షింప దిక్కు- నీకన్న నెవరు?

౭

'వేయి సమరములఁ గాంచిన విజయహర్ష
మొక్క- నరకార్తిఁ బ్రోచి సమ్మోదకఁ బోదు,
స్వార్థ గర్వ పరార్థతా స్వార్థగలుగు
కార్య సఫలత మోక్ష సౌఖ్యంబుగూర్చు.

౮

ఉదయ సాగర తీరాక్షోభ్యాత భంగ సం
ఘ మ్ముగ్రఘోర రసమ్ముగాఁగ,
సరుధి రక్తప్రభా సరుధి రుద్ర ధ్వజ
స్ఫురణ నాశ్రయన స్ఫూర్తిగాఁగ,
నేనరింగిని భగవగా ఖడ్గ ప్రభావ నీ
చేయు శత్రుకోటి సంక్షయముగాఁగ,
సంగ్రామరంగ సీమా సంచరుణాస్త్రలు
జయలక్ష్మి వరణ ఘోషణముగాఁగ,

జంఘ కాళిక జాతరల్ జరుపునపుడు
పగఱ బలియిచ్చు శౌర్యముం బఱచునేని
మీర లెవని భుజంబులై మెలఁగినారొ,
సాంగుఁ డాతం డెఱుంగుమో శస్త్రతతిరొ!

౬

అతని సేనలు దశ దిశాభ్యంతరముల
మ్రోగు చున్నవి నిర హృద్యాఖ్యములను,
శాత్రవ స్తోత్ర పాత్రముల్ సాంగనృపుని
పట్టి కాశ్రయ మిడుటయో పౌరుషంబు.

౭

ద్రోహ మెఱుఁగని చిత్తూరు దుర్గసీమ
వంచ కాశ్రయమై నేఁడు వ్యథలఁ బొదలు,
దౌష్ట్య విద్రోహ శస్త్రులు తాండవింపఁ
బూర్వ గౌరవ మర్యాద బుగ్గఁగలసె.

౮

వనసీరుం డల 'సాంగ వంశమును నిర్వంశమ్ముగ గావించి నా
పను' చాటెంపుచు మున్నువింటి సతిఁ దత్యాశ్చర్యముం బొందు యు
వ్వనితారత్నము సాంగపుత్రుఁ డితడన్ వార్తన్ విచారించుచుఁ దా
లనివార్యమై యనుమాన ముప్పతిలఁ బల్కెం బొన్నప్పు నిట్లనెను :-

౯

'అమ్మ, మున్నెన్నఁ డెఱుఁగనియట్టి దివ్య
తేజమున నున్న నినుగని తృప్తిఁగంటిఁ
గాని, నీవాఁడు పలుకులు కఠిన సత్య
మన్న మాటకు సాక్ష్యమున్నదె వచింపు?

౧౦

'నిన్న చిత్తూరు దుర్గానఁ బన్నినట్టి
క్రాంతిలో వనవీర భూకాంతుఁ డల్ల
సాంగ వంశ వినాశమున్ జరిపినట్లు
రాజు తానని చాటె మా రాజ్యమందు.

౧౧

'అతఁడు నిజమేని నీమాట యగును బొల్లు,
ధాత్రి మాట నిజమ్మని తలఁతునేని
భ్రాంతివడె వనవీర భూకాంతుఁ డనుచు
నిశ్చయ మ్మొనరింతము నేఁడు మనము.'

౧౨

అను సందేహము లాలకించి విని, చింతాక్రాంతయై యున్న త
న్మనమున గాఢమగునట్టి శాంతిమోయి పన్నాధాత్రి కొంతసేపటికి సే
పునకుం దత్సభ నున్న రాజుల ముఖమ్ముల్ వీరతాపూర్ణ దృ
ష్టిని వీక్షించి, కుమారుఁ జూపి నచియించె న్నమ్మకం బేర్పడన్ :

౧౩

‘ఓ రాజన్య విశుద్ధమూర్తి, విను మీ యుత్తానపా త్పుత్రమ్ముగ నే పారసీ ధాత్రి నచించు పలుకులను, సత్యం బింత యోగాలిఁగాని వ న్నా రక్షించెదు రాజవంశ మోసంఘా నానాటు గాఁజూసిన, ఆ క్రూరుండా మన సాంగ వంశమును నిర్మూలంబు గావించుటల్.

౧౪

‘సాంగ నరపాలుఁ డేగఁగా స్వర్గమునకుఁ
భీతమునఁ గూరుచున్నాఁడు విక్రముండు,
వాని పాలన సౌఖ్య విధ్వస్తమునుగాఁ
జనులు సింహాసన భ్రష్టు సల్పినారు.

౧౫

‘విక్రముని దేశ మూలేసి రాజ్యమునకు,
యుదయసింహుని బాలుఁడై యునికిఁ బరిసి,
సాంగు తమ్ముఁ డిప్పుడు నా సమయమునకు
నిల్పి రాజ్యమున రాజసేని సిమాలు.

౧౬

‘ఇంత పర్యంత మీకెల్ల తెలుపఁగనైతిమి!
కాని, యంతిపురింగల కలహావార్త
కడు రహస్యము, దాని నేర్పున వినుండు,
సత్య మిత్తుంటిఁ బాదము పనాసగాను.

౧౭

'ధీరాగ్రేసర సాంగ సోదరుఁడు పృథ్వీరాజు యుద్ధాన ముక్తి
జేరెన్ స్వర్గము గాన, వాని కొడుకే చిత్తూరు రాజయ్యె, నా
క్రూరుఁడే నిదురించు విక్రముని చోరుంబోలి హింసించె, గ
ట్టా! రాజట్టిఁడె రాజబంధువుల దౌష్ట్యంబూని ఖండించునే.

౧౮

'ఈ వనవీరుతల్లి నది యెందులకో యొకమారు క్రోధతా
భావుఁడు హేళనంబు సలుపన్ మన విక్రము డామె దుష్ట చి
త్తా విలుఁడై మనః పరిభవానలమార్ప గుమారుఁ జేరి, తా
నేవగఁ బల్కెనో యదియ యీ పగఁదీర్చు క్రమంబు భూవరా!

౧౯

'బంధితుండయి నిద్రా ప్రవాహ మగ్నుఁ
డగుట వనవీరు కరవాల మతని మ్రింగెఁ,
గాకయుండిన విజయ మే ఖడ్గమునకొ
యరసి యుండురు మీరలా సరణి నపుడు.

౨౦

'విక్రమునిఁ జంపు నవ్వనవీరుఁ డంత
సేయ నే నాఁగొడింగల నీ యనుంగు
పాప నుద్ధతి భంజింపఁ బాలుపడుట
రాజ్యకాంక్షయె మూల కారణముగాదె?

౨౧

'దుష్టుఁ డవ్వాన వీరుండు ద్రోహబుద్ధి
జాము రాత్రికి విక్రముం జంపుకొలఁకిఁగి,
బాలు వెలిభూమి కప్పుడ పంపి, వాని
స్థానమున గన్న కొడుకును జంపుకొంటి.

౨౨

'ధర్మము రూపుమాపు నిజతత్త్వము శత్రువు సుమ్మి నా మనం
బెర్మి జనించి రాకొమరు వేగమ ప్రోవఁ దలంచి, ధాత్రి పా
ష్ఠర్మము నిర్వహించి, యనుతాపముతో నిను జేరితిన్ దయా
ధర్మగుణాగ్ర, మానవ నుత ప్రశస్తి, శరణాగ పోసంగునిగా.

౨౩

'ఇదె కనుగొంటి తండ్రి మనగోలిక పుత్రుఁడు గాఁగ నెంచి, సూ
ర్యోదయుని రక్షసేయుటకు నోపినయంతటి సాయమిచ్చి, గు
ప్పదన ననుగ్రహింపుమని' పల్కిన, వాఁడు నిజస్మృతిన్ శ్రీ
హృదయుఁడు గాన, సాయ మొనరింపఁగ నంగీకరించె వృద్ధుఁడై.

౨౪

ధాత్రీ త్యాగము స్తోత్ర పాత్రమును స్వాంత ప్రేరణన్ విన్న ని
ద్దాత్రంబందున బుల్క లుప్పతిల శ్రద్ధా ముద్రితుం డయ్యె, రా
ట్పుత్రుం బ్రోచెదు యుక్తిశక్తి శరణమ్మౌ గుణార్ద్రస్వాంతుఁ డా
త్మ త్రాసంబున బల్మి లేమి వినిచెన్, మాహాత్మ్య జృంభింపఁగన్.

౨౭

'ఘన గర్జా సదృశంబులైన నుడులం గ్రౌర్యంబు చాటించి, య
వ్వనవీరుండు భయంబుగూర్చె మును, నాస్వాంతాన ధైర్యంబు లే
దణుమాత్రంబని యాలకించి, ప్రకృత మ్మార్తుం దరిం జేర్పఁ జా
లని నాపైఁ గరుణించి హమ్ము శ్రమలెల్లం దీర్చు నెచ్చోటికే.

౨౮

'ఇంతకు పరమూర్తి మన యేలిక నాంగుఁడు తోడుపడ్డ సా
మంతుఁడ పూర్వమేను వినుమా యది నేటికి మార్పుగాంచె, నా
స్వాంతము క్రాంతి కొల్లనని యాపెడు ప్రస్తుత కేంద్ర శక్తితో
బంతము పట్టుటల్ తగునె? వాహినికే నెదురీద నేర్తునే!

౨౯

'పొలుపు గానక అంకెల బుడ్డ గిబ్బ
పగిది ప్రేలిన సింహంబు భయము గనునె?
రాజరాజు బలంబేడ? రాజ దేడ?
ఆత్మశక్తికి నంచన మైన వలదు!'

౩౦

అని, భయ భీత చిత్తమున నట్లు వచించెడు రాజుఁగాంచి, తి
స్కారమున ఘోర చింతగొని మారు వచింపక మిన్నకుండి, వం
దన మొనరించి పల్కె వనితామణి:- 'యో నృప, నీకు శక్తి చా
లనియెడ నేను వేఱొక బలంబును సత్వర మాశ్రయించెదన్.

౨౯

'ఈ విశేషము కొన్నాళ్ళకేని బయట
పడుట సత్యము, యట్లని వర్తమాన
భీకరస్థితి సద్దాని వెలికిరాని
సరణి చూపును నాకు నీ సాయ మదియు.'

30

అని, వినతి సలిపి, తా నుద
యుని నంకంబందుఁ జేర్చి, యున్నత ధాత్రీ
మణి నాయిఁ దోడుకొని చను,
మనమున చింతాప్రవాహ మగ్గల మగుచున్

౩౧

పరిజన ఘోషాకులిత నగరవీథులు చిత్రములు గ్రహించి, యదు
ప్పురము పవిత్ర భావయుతు నెన్న దురాగ్రహ మూనకుండ నె
ప్పరమున నంతటం దిరిగి, ప్రాణగ నేతకు గ్రొత్తవలేమి ము
ప్పిరిగొను మానస వ్యథను వేమరు నూరుకుమునుందు నాత్మలో.

౩౨

పత్రముల జాగి, పసపులు రాత్రివేళ
నవపులంబడి నడచెదు పడతి మిన్న;
మనసు నడిమోపు పెనఁగొన నడగ రాదు,
కారు మబ్బుల నూపుల గలసు నాడు!

౩౫


గోపుర ద్వారములు కోట గోడ లరసి
కమల మేరని వినుట సంగ్రామభూపు
సాయమందిన రాజన్న చరితయెఱిఁగి,
ధాత్రి హృదయాన ధైర్యమ్ము తాండవించె.

౩౮

ఆశా శాహాభిఖ్యుఁడు
సాశయుఁడు ప్రతాపమూర్తి సజ్జనుఁడను ను
ద్దేశమునఁ దనకు నాశ్రయ
మాశింత మటంచు లోని కరిగెం బ్రీతిన్.



దాసీపన్నా



షష్ఠమ పరిచ్ఛేదము



ఫిల్లప్రేక్షణ



౧

శరణు వేఁడుము దీనుల సరణి నరిగి
తాను భూపతి కిష్ట నందన మొనర్చి
యుదయసింహుని దింపక సుదతి మేలి
ముసుఁగు తొలఁగించి గంభీరముగ వచించె.

౨

పరనుతమూర్తి నేఁడొక యనాథ మహా విపదబ్ధి మున్గి నిన్
శరణము వేఁడుచున్నది ప్రశాంతము నేకతమున్ ఘటించి ని
ర్భర కరుణైకమున్ విషమ భావభర ప్రసహోగ్ర తత్కథం
ద్వరితమ యాలకించి పరితాపముఁ దీర్ప ననుగ్రహింపుమీ.

౩

కొడుకును వంశ రాక్షసునకుం బలిగానిడి నా హృదంత మా
రడిపడ వ్యాకులాత్మగాని రాజకుమారుని రక్షసల్ప వీ
డిడినయి కాననంబులఁ జరించుచు రాజులవేడి వ్యర్థనై
కడకు నదృష్టయోగమున గంటిని నిన్నిట మేటి భూపతీ.

౪

అఖిల సామ్రాజ్యమ్ము నరుల పాల్గావించి
క్షత్ర తేజము రిత్త చనెడునాఁడు
నిఖిల సామంతావనీ పాల మకుటముల్
ముగలుల పదముల నోగులునాఁడు
సర్వ భారత జన స్వాంతాన నిత్యమ్ము
బాబరు ఢాక చెల్వారునాఁడు
[illegible] దర్పాన నెల్ల కోటలమీద
నిస్లాము కేతనం బెగురునాఁడు

నిజ చిత్తోర్కోట కొప్పున ధ్వజ మొకండె
యరుణవర్ణ నిరంతర స్ఫురణ నిలిపె
నట్టి సంగ్రామ సంతాన మటమటించి
రక్షకై ప్రాకులాడు కర్మం బిదేల.

౫

తలపాగల బాబరు పద
ములనిడు మా రాజవంశ పురుషార్థములం
దలఁపించి నిలువఁ బెట్టిన
యలఘు నృపతి పట్టెఁ బ్రోన రకటా రాజుల్.

౬

రాజులు తేజు గోల్పడి పరాక్రమ భూతికి బూఁజనట్టి ఘో
రాజులఁ బాదుసాహి సమరాగ్నికి నింధనమైన నాఁడు వి
భ్రాజి యశోవిరాజి యరి రాజ సమాజము రాహువై విరాట్
తేజముఁ జాలువార్చిన పటిష్ఠుని సాంగ నృపాలు గానరే.

౭

ఆ నృపుని రాణి వాసం
బే నిరతము నెలవుగాఁగ నే మెలఁగుదుఁ ద
త్సూనులకు దాదినై విను
మో నృపతీ నా చరిత్రమును విన్పింతున్.

౮

నెల నిసుంగును విశ్వాస కలిత హృదయ
నైన ననుఁ బిల్చి యొడినిడి తానె యుదయుఁ
బెంచి పోషింపుమని గారవించెఁ దొల్లి
సాంగనృప పత్ని తనపతి చనగ మునుపు.

౯

'అది మొసలు తల్లి నెఱుఁగఁ డీ యర్భకుండు,
వర్ష షట్కము మత్పుత్రు పగిది పెరిగె,
ప్రాయమున వీని జోడు నా పట్టి గలడు,
ఉభయ శిశువుల మాతనై యుంటి నేను.

౧౦

'వీతవివేకి గర్వి వనవీరుఁడు క్రూరుఁడు ధ్వంస వంశయా
శీతలసేని పుత్రుఁడు వశీకృత దుష్టుఁడు తాఁ జితోడ్పురీ
భూతుల నాత్మ హస్తగతముం బొనరింపఁ దలంచి, వంచనన్
భ్రాతను విక్రమున్ దునిమి, రాణుల హింసలఁబెట్టు ద్రోహియై.

౧౧

'జాముసేయి దాట నా మహాక్రూరుఁ డీ
యుదయసింహుఁ జంప నూనిప్రతిన
చేతఁ గత్తిఁ బూని, సేనలు వెంటరా
నా గృహమ్ము చుట్టె; న్యాయ మిదియె?

౧౨

'కాలగతి గ్రహించి, మూలము నెఱిఁగిన
దానఁ గాన, బాలు దాటఁజేసి,
కడకు వాని బదులు కొడుకును బలియిడి
ప్రతిన గొంటి నుదయు రక్షసల్ప.

౧౩

'నాకు విరోధులైన నరనాథుల నెయ్యము మాని, సర్వథా
నా కులగౌరవంబె శరణమ్మని రాజులు నమ్మి కొల్చినన్
మీకు శుభంబు ప్రాభవ మమేయ సుఖంబులఁ గూర్తు, లేని-చోఁ
భీకర మృత్యువంచు వనవీరుఁడు మొన్న మునాది సల్పఁగన్.

౧౪

'హృదయమ్మున స్వాతంత్ర్య
ప్రద చైతన్యంపు శిఖలు రగులమి భీతా
స్పదులై చిత్తో ద్వ్యాపము
లుదయునకున్ శరణ మొసఁగ నోపిరి, గంటీ!

౧౫

'అనవరతమ్ము భూపతుల నాదరమేదుర దృష్టినేని ప్ర
గనుల నణంగఁ గొట్టుచు ప్రజాతతి నేలిన సాంగ భూప స
త్తనయున కాశ్రయంబిడు నతం డొకఁడేనియు గానరాని నె
మ్మనము తపించు చున్నయది మారిన కాలగతిన్ స్మరించు చో'.

౧౬

'నీవు పరమార్థవేదివి, భావుకుఁడవు,
సహజ ధార్మికమూర్తివి, చతురమతివి,
కమలమేరు తపస్సిద్ధిఁ గన్నయట్టి
ప్రభుఁడవని వేఁడుచుంటి నాశ్రయము గొలుప,

౧౭

'క్షత్రియ వంశ భానుఁడవు, క్షాత్రతకుం గుఱియయ్యె నీ మనః
పాత్ర మటంచు సాంగ నరపాలుని పుత్రుని రక్షగోరి యీ
నేత్రము త్రొక్కి నీ యెదుట శీర్షము నొగ్గితి భూపవర్య, యీ
ధాత్రికి దిక్కు లేదిఁక యథార్థము పల్కితి నీశు సాక్షిగా.

౧౮

'అరమరలు లేని సాహసం బాచరించి,
ప్రభువులకు నేర్పు మొక నీతి పాఠమింక;
ధర్మ విజయము భారత ధాత్రియం ద
పూర్వమని నీవు గుర్తింపఁ బోలు నృపతి.'

౧౯

రాజ వంశము రక్షించు ప్రతిన బూని,
యభినవ త్యాగ మొనరించి నట్టి ధాత్రి
దేవి! నీకు గృతజ్ఞతల్ దెలిపి మొదట
ననల నా బల యోగ్యత లర్థి వినుతు—

౨౦

'మొన్న వనవీరు ప్రకటన విన్న మన్నె
రాజు లాతని దర్శించి, తేజ ముడిగి
ప్రతిన గొన్నారు నీకె తోడ్పడుదుమనుచు;
నే నొకఁడ వాని దర్శింప నేగ నింక.

౩౧

'శాస్త్ర దూషితుఁ డక్రమ చరితుఁ డర్భ
కుల వధింపఁగఁ బూనిన క్రూరుఁ డఖిల
దుర్మదాంధుల సాయంబుతోనె నాఁగ
భూప రాజ్యమ్ము గొని తాను భూపుఁ డయ్యె.

౩౨

'తిరుగు లేనట్టి వనపేరు తీరుగాంచి,
శత్రు రాజులు పొందిన జాడలరసి,
మన్నె రాజుల భావముల్ మారుటెఱిఁగి,
దద్దరిల్లెడు మేవాడ ధరణి గనుము!

౩౩

'ఏన సామాన్య బలుఁడనే, యిప్పు డుదయ
సింహు దరిఁ జేర్చి కాపాడు స్థిరత గలదె?
మాట సాయ మ్మొనర్పగా లోటులేదు,
శరణ మొసఁగెడు నాపాటి శక్తి లేదు.'

౩౪

అనెడు దీనతా పరిపూర్ణమైన పలుకు
లాలకించిన యా ధాత్రి యంతరాత్మ
నలఁగి కలఁగుట, కడపటి వలను గాంచి
పౌరుష ప్రవణమ్ముగాఁ బలికె నిట్లు:—

౨౫

'రామచంద్రుని వంశాంకురమ్ములార,
యార్తులను బ్రోచు మీ దీక్ష లంతరింపఁ
వరలి పోయెడు జయలక్ష్మి చరణరవము
నాలకింపుఁడు పరువమ్ము నాపుకొనుఁడు.

౨౬

'మానవశక్తి సమ్మిళితమై యొక సాహసము గొన్న యప్పుడ
ద్దానినె రాజ ధర్మమని ధర్మము నిర్ణయ వాక్కుఁబల్కు; సు
జ్ఞానివి నీ వెఱుంగని విచారము లున్నవె రాజవర్య? క్రొం
బూనిక బాసయిచ్చి నృప పుత్రున కాశ్రయ మిమ్ము సత్వరన్

౨౭

'నాఁడు మహోగ్ర సంగరమునన్ నిజ శస్త్రుల ధారవోసి, కా
పాడి స్వతంత్ర దేశమునఁ బాదము మెట్టిన వీరమూర్తులే
నేఁ డల రాజవంశమును నిల్పి యశమ్ము గడించినారు; మే
వాడ నరేశ్వరుల్ పతిత పావనుల న్నుతులం గ్రహింపుమీ.

౨౮

'నిత్య సత్యము పృథ్విపై నెగడు నపుడు,
ఆర్త మానవ కల్యాణ మరయు నపుడు,
సహజ శరణార్థి నభయమ్ము సాగు నపుడు,
నీవె యాదర్శ మంచురు నిక్క మిద్ది.'

౨౯

పౌర సౌదార్య నిర్మల భద్రవాణి
వినియు గౌతమాలి తా వనవీరు సాహ
సమును స్మరియించి, తన శక్తి చాల కనిక,
శేషు విచికిత్స ధాత్రీశుతో నాడె నిట్లు:—

౩౦

'కొండలం బిండిచేయు నఖండ శక్తి
మండలమ్ముల దిగ్రమింగు దండి నేర్పు
గలిగి యున్నట్టి వనవీరు గరిమ నరసి,
సాధ్యమొకో, నాకు వాని దౌర్జన్య మణఁప?

౩౧

'శక్తికి మించు సాహస చర్యలుడిగి
వైపరీత్యమ్మునకుఁ దలవంచి, యోగ
సమయమున కయి వేచి నిస్తంద్రముఁ జగుట
రాజ నీతికి హితవు నిరంతరమ్ము!

౩౨

'పార్వతేయులు భిల్లులు పరమ సత్య
నిరతు లవ్యాయ దీక్షా ప్రణీత మతులు
ఇదిగో! నా సభ కిత్తఱి నేగుదెంచి
నారు, వీరి సహాయముం గోరుకొమ్ము.

33

'రాజనీతి రహస్యజ్ఞ, రమణి మిన్న,
రాజు పల్కులు విని, భిల్లరాజు శరణ
మిడినఁ జాలును బ్రకృతమ్ము; తడ వెఱింగి
యవల సవరింతు నా కార్యమని తలంచె.'

34

'భిల్లజాతి పవిత్రతా వీర గుణము,
బాస తప్పమి, విశ్వాస పరత నెఱుఁగు
దేను, వారు సహాయముం బూని యిడిన
ధన్యతమ నౌదు; వల దింక నన్యశక్తి.

35

'సమసి పోయెడు కార్య జాతంబు సవరించు
ధర్మ రతుండె శ్రద్ధా యుతుండు,
నీట మున్గెడువాని నేర్పున దరిఁ జేర్చి
కాపాడు నతఁడె దీక్షా గుణుండు,
అన్నార్తు నరసిన యంత చేరఁగఁ బిల్చి
యన్న మెట్టు నతండె పుణ్యమూర్తి,
నీనుఁడై యరుదెంచు ప్రాణికి నభయ హ
స్తం బిచ్చు నాతఁడే ధన్యజీవి,

'మానవుఁడు ధర్మ సహితుఁడై మానవతను
నిలుప కలిగిన గాదె మునీంద్రుఁ డయ్యె?
శాసకుండయ్యె నుత గుణా చార్యుఁడయ్యె
గాన, సమయము గుర్తించి గనుఁడు కీర్తి.

౯౬

'వరుస చేదకుండ మేవాడ నర పతులకు
సాంగ భూపాలునకు సదా సాయపడిన
యమృత చరితుల నెంచఁగిన యట్టి దాన
నగుట భిల్లుల సత్వర మాశ్రయింతు.

౯౭

'భావి యుగమ్ములం గురు సభా భవనమ్ముల నెర్పడునట్టి మీ
పావన నామముం దలఁచు భాగ్యముల స్మనరించు కోటి సంతాన,
దేవత లన్న వారె జగతిం గుణకీర్తించు విశేషమిద్ది ప్ర
జ్ఞా విభవంబు చూరగొని శాశ్వ దనంత యశమ్ము గాంచిరే.'

౯౮

అనెడు పన్నా మహాధాత్రి యమృత వాణి
విన్న యా భిల్లునకు గృప వెల్లివిరియ,
కమలమేర్పతి వినుచుండగా వచించె—
'సాంగ పుత్రుని కొసఁగెద శరణ' మనుచు.

౩౯

'తల్లి! ధాత్రీ మతల్లి, నీ త్యాగమహిమ
వింటి నాద్యంత మిట, నీవు వినుచు చుండ
తల్లియొడి భూప సుతునకు భిల్లరక్ష!
మాకు నీ యాజ్ఞ పదివేలు మాటలేల?

౪౦

'మాకు సుతు నిడిపోయి, నీ మహిత యత్న
ములను సవరించుకొమ్ము సంపూర్ణ దీక్ష',
ననెడు నద్దొర వాఙల నాలకించి
వాని కభిముఖయై ధాత్రి పలుకు నిట్లు:—

౪౧

'అయ్యలార, కొనుం డిదె యర్భకుండు
దిక్కులేక విపత్తి దేశెరగించు
నను గనుంగొని, శరణ దాస మ్మొసంగు
మీ పవిత్రత కంజలి మే ఘటింతు.

౪౨

'కనులమేరు సహోద్గార విమల వాణి,
భిల్లదొర దివ్య కరుణా ప్రపూర్ణ దీక్ష,
ధాత్రి త్యాగమ్ము, సేవాప ధరణి గుణము
భాగణి కలందేర నుదయుని బ్రోవ నలయు.

౬౭

'నేను పుత్రుని మీకిడి నేఁ జెలఁగొందు
పురికి నిప్పు వేసి, యవ్వాల చరిత మెఱిఁగి,
ముందుగాఁ గట్టుబడిట్టమ్ము లందు సల్పి,
సావధానత మిము గంప సమయ మరసి.'

౬౮

'అమ్మ దాఁపుడు ధనమిడి, యడిగినప్పుడు
నీకు నర్పింతు విశ్వాస నీయ బుద్ధి,
దీవనలతోడ నిమ్మని భావమొగ్గి,
భిల్లదొర సొంగ పుత్రుని స్వీకరించె.

౬౯

ధాత్రి చిత్తము నిర్మల ధాత్రియయ్యె!
భిల్లదొర మానసమ్ము ప్రఫుల్లమయ్యె!
దరుణ మెఱిఁగి యొనర్చిన పురుష కార
ములు ఫలించుట తథ్యమన్ పలుకు విసమె!

౭౦

వందనమ్ము లొనర్చి యావల విశేష
స్వార్ణ పన్నాయుఁ జిత్తూరు పోయిచేరె;
దీక్ష గొన్నట్టి భిల్ల ధాత్రీరమణుఁడును
సెలవుగొని యాత్మ వాసమ్ము చేరుకొనియె.



దాసీపన్నా

సప్తమ పరిచ్ఛేదము

రాజకిశోరుఁడు

౧

రాజ బంధుల మర్యాద రట్టుచేసి,
భూప విశ్వాస పాత్రుల బుగ్గి గలిపి,
సరస నయ శాస్త్ర విదులను దరిమికొట్టి,
వందులకు నిజ వంశపుం బ్రవర నేర్పి,

౨

కట్టుదిట్టము గావించి, కప్పములను
గొనుచు ప్రజ సుఖ దుఃఖాల గూర్చి వినక,
భోగ లాలసుఁడై యంతిపురము విడక
బాలుఁడై పోయె నవ్వనవీర జముఁడు!

౫

ప్రభువుల తృప్తికై ప్రజ యపార పరిశ్రమ సల్పి కూర్చునా
విభవముఁ బ్రాభవంబె సరవిం దిగ మ్రింగుచుఁ గిన్క రాజులా
సభలకు నీడ్చి క్రూర పరుషంబుల నాడుచు కొట్టి, సర్వదా
రభస మొనర్చునా నిశ సరాజకె మెట్టితి యోలకంపు సే.

౬

కవుల కీ యేట సత్కారంబు జరిపెద
నని ప్రభుత్వపు కోశ్క-మును హరించి,
వన మహోత్సవము లిప్పుడన గావించెద
నని రాజ కోశమ్ము నపహరించి,
కళల కిమ్మారు సేవ లొనర్తునని ప్రజా
ధనము నాగ్రహ మదోద్ధతి గ్రహించి,
రణ నిహతులకుఁ బోషణ నిత్తు నీనాఁ
యని భూపతుల ద్రవ్య మంత దోచి,

సతత మద్య రతుండు వేశ్యా రతుండు
ధనము నంతయు వెచ్చించు, గుణ విహీనుఁ
డగుట ప్రజ కష్టసుఖము లెట్లరయఁ గలఁడు?
భోగ రోగాన కౌషధ ములును గలవె!

౫

చురుకు దనంబు సంబిప్పురిఁ జూపి మహా ప్రళయం బొనర్చి, సో
దరుఁ బరిమార్చి, వంశగత ధర్మము ధ్వంస మొనర్చి, దానికిన్
వెరపును లజ్జలేని వనవీర నృపాధము వేచి సత్వరన్
నిరయము మ్రింగకున్నె యని నింద యొనర్చఁదొడంగి రందఱున్.

౬

హింతుల వచోనురక్తి తలకెక్కెను మేలును గీడు, మోహా దుఁ
ర్వృత్తులు వివాద శీలురు సురా ప్రియులుం గులటా రతుల్ తమో
హాతులు నిరర్థక ప్రకృతు లంతము గాంతురుగాక, దాన దు
స్థితి తమ కౌనటంచు గురుతింపరు క్రొవ్వున నుందు రెప్పుడున్.

౭

అది గను దుర్బల ప్రజ భయంబున కొంతొక మిన్నకుండె, న
య్యది గుఱితించి ధాత్రి మది నాగ్రహ మస్థ చిగిర్చె, వాని దు
ర్మద మణఁగింప యోగ్యమగు మార్గము నారసి వేచి తా శుభ
ప్రద మనుకొన్న నాఁడు నిజ రాజ్యమునన్ సభ చేయు ధీరతన్.

౮

పొంచి వనవీరుఁ డెప్పుడు భూప పుత్రుఁ
జంప నుంకించునో యను జంకు దగిలి,
భిల్లు లెప్పుడు గూటిలోఁ బిల్లమాడ్కి
గంటికెప్పాసను బలె దీక్షఁ గాచు చుండె!

౯

ధాత్రి గాపాడె నిజ పుత్రు ధారవోసి,
భిల్లపతి ప్రోచు నిర్మల ప్రేమఁ జూపి,
రాజపుత్రుఁ జెరింగెఁ గర్తవ్య పథము
ముందు రానున్న దేమొ కన్గొంద మింక.

౧౦

ఎల్లిసెొ నేఁటో సేఁటు మన యేలిక యుసానను బుద్ధిఁ బెంచుచున్,
భిల్లకుల ప్రవృత్తిఁ గనుపింపఁగఁ జేయు కుతూహలమ్ముగను
దల్లియుఁ దండ్రియు న్సహజ ధార్మిక నిష్ఠయుఁ బ్రత్యయంబు సం
ధిల్ల, యథార్థ సాధ్యమగు పేరునఁ బెంచిరి సీరు సల్పఁగన్.

౧౧

ధర్మము నిర్వహించుచు విదగ్ధత నేర్పుచు, రాజపుత్రుఁడకా
మర్మము విప్పి చెప్పుచుఁ, గ్రమంబుగఁ బోషణ సల్పి నైరి హ్మా
ద్ధర్మము పౌర ధర్మమును ధాత్రిపు ధర్మము రాజనీతి భా
వోర్మిల బోధసల్పి కడు యోగ్యుని జేసిరి భిల్ల భూపతుల్.

౧౨

అవసర మన్న భావకుని నద్దములో ప్రతి బింబమట్లు ప్రా
భవ పటు దీప్తి సంస్కృతి విభాకరు తేజము తన్నుఁ జేరఁగా,
వివిధ విశిష్ట భావములు ప్రేమయు వీరత నాక్రమింప, మా
నరపతి నూర శేఖరుఁ డనన్ గనుపట్టఁగఁ జూచ్చు నెంతయున్.

౧౩

పలుకు గులాబి పూవులకుఁ గోమల సౌరభ మబ్బినట్లు, ని
ర్మల సరసీ జలంబులకు మాధురియుం జత కూడినట్లు, దో
ర్బలయుత చక్రవర్తులకుఁ బ్రజ్ఞయు విజ్ఞత గల్గినట్లు, భూ
తలపతి పుత్రు మానసము ధర్మరతిన్ జరియింప నాల్కొనెన్!

౧౪

పొటమరించెడు మీసముల క్రొత్త సొగసుతో
　　వదన దీప్తి ప్రభావమ్ము గూడ,
గుదియలంబోలి నెక్కొను భుజ ద్వయముతో
　　జిలువన్నె విరజిమ్ము చేవగూడ,
వైశద్య విస్ఫుర ద్వక్ష స్థలమ్ముతో
　　రంగు లీనెడు శరీరమ్ము గూడ,
పొగరెక్కు మెలికలఁ బోవు గిర్దాలతో
　　నయన పౌరుష గుణోన్నతియుఁ గూడ,

కోడె పులిమాడ్కి స్నిగ్ధతా గుణము గల్గి
విజయలక్ష్మి వరించిన వీరుఁ బోలి
పురుషులే చూచి మోహించు పరువమొప్పు
నుదయసింహుఁడు కన్పట్టు నుజ్జ్వలముగ!

౧౫

గహన వాతావరణ మహా గర్భమందు
భిల్ల సంస్కృతిఁ దిరుగాడి పెరిగినాఁడు
గాని, నిజ వంశ భావ సంస్కారములును
గానుపింపంగఁ జొచ్చెఁ బక్వమ్ము గనక.

౧౬

సమ భుజులు భిల్ల పుత్రులు
తమ నేరుపు చూపుచుండఁ దమ భూప సుతా
క్రమ మెఱిఁగి, పోరుగునం గల
విమతులు భీతిల్లి శరణు వేడిరి వరుసన్.

౧౭

యువకుల దండుగూడి యుదయుం డట సర్వతోసంక్తి మాఁగిమసన్
దవిలిన పందినేయ గుఱి తప్పదు, దర్పముఁ గ్రుమ్మరించి [illegible]
దవులఁ జరించు క్రూర మృగ తండము లేల వధించు, నా కసం
భవ మిల లేదటంచు ప్రతిభన్ విర[illegible]మ్ము జయమ్ము [illegible].

౧౮

పులుల వేటాడి, బెబ్బులులతోఁ బోరాడి
గురియును బరువమ్ముఁ గూర్చుకొనియు,
పగవారి మోది, యా పగవారిలో నీది
గెలుపును బలుపు నగ్గించుకొనియు,

జెట్టులతోడి క్రొంబట్టులకై వేశి
పట్టు విప్పుల గుట్టు బట్టుకొనియె,
ద్రోహాత్ములం బొంచి వ్యూహమ్ము భేదించి
దురముల మర్మమ్ము నెఱిఁగికొనియె,

మూపు బలుపు, నురమ్ము, నేపును గొనమ్ము
రూపు నమ్మికఁ బుట్టించు చూపు లరసి,
యితఁడు భిల్లుఁడుగాఁడు నరేశ పుత్రుఁ
డని తలంచిరి యుదయుని గనెడువారు.

౧౯

భిల్లవీరుల మర్యాద లెల్ల యెఱిఁగి
యుదయసింహుఁడు వారి యభ్యుదయ మెంచి,
వారి సంస్కారములకుఁ బ్రచార మరసి,
రాజమార్గమునం దిద్దు బ్రతినబూనె.

౨౦

ఆఖేటముల పేర నరుదెంచి మన్నె భూ
పులు రాజ దర్శనమును బొనర్తు,
రడు రహస్యమ్ముగాఁ బుడమిఱేనికి రాష్ట్రి
గత వార్తలం దెచ్చి కడఁకవింత్రు,

భావిరాజను భక్తి పలు కానుకలు దెచ్చి
నిజరక్తి ప్రజ లట నెఱపుచుండ్రు,
సంగ్రామ భూప లక్షణముల నతనిలో
గని భిల్లు లానందమును భజింత్రు,
గుములుగాఁగూడి యాతని నగరము ప్రతిష్ఠ
యాది వర్ణనముల వృద్ధు లచట పలుకు
చుండఁ, దరువుల నీడ గూర్చుండి కొంద
జనులు వినుచుండు రానందమున మునింగి.

౨౧

సాహసమూర్తి భాస్కరుఁడు చంద్రునకుం దన సాయమిచ్చి యు
త్సాహముఁ గూర్చి చీకటుల దర్పము నార్చును వేల్పుఁ, దానును
ద్రోహ మణంచుఁ బ్రొద్దున విరోధులఁ గూల్చెడు దాగియుండి, యా
యూహానె నేను శత్రువుల నుక్కడగించి సుఖింప వీలగుఁగా.

౨౨

తన మదిని నిబ్బరమ్మును
గొని, పూర్వ చరిత్రఁ దలఁచి ఘోర క్రోధ
వనవీరుని దునుముటకై
యనునగు తెలుఁగులను గ్రమత సరయుఁ [illegible].



దాసీపన్నా



అష్టమ పరిచ్ఛేదము



గుప్తవార్త



౧

పదునారేడుల నిండు జవ్వనము సంపాదించి, దుష్టారి భీ
ప్రదుఁడై భిల్లకుమారులం గలిసి సంగ్రామమ్మునం దూకు నే
ర్పొదవన్, గానన సీమలోన నుదయుం డున్నాఁ డిఁకే మంచు నా
సుదతీ రత్నము పన్న చిత్తమున కౌత్సుక్యమ్ము కల్పించుచున్.

౨

ఇఁక జతనమ్ము లేక మనమీ తరుణమ్మున మిన్న కున్న చో
సుకములఁ గోలుపోవుటయె సూ, పెసలన్ వనవీరుఁ గ్రూరు లె
క్కఁడను గానట్టి బోధ కడఁక న్వినిపించి విశుద్ధయా ప్రజా
ప్రసరము విప్లవమ్ము సలుపం బురికొల్పెద సత్య బద్ధనై.

౩

రాజైనగాని, నర సం
పూజా గురు యోగిగాని, పొరవడెనా? య
వ్యోజ చేసి విక్రృతి నందుట
సాజము గద! లోకమందు జరుగుట గనమే!

౪

నే నొనరించిన త్యాగము
నా నేరుపుఁ బుత్రుబలియు నా యత్నంపుం
బూనికయు నుదయు రక్షణ
కానున్న విశేష వృత్త గతి వినిపింతుఁన్.

౫

బలములేనట్టి బుద్ధి కౌశలము ఫలము,
బుద్ధిలేని బలమ్ముఁ సంపూర్ణ సఫలత,
నేటి వనవీరు శాసన నీతిరహిత
భుజ బలమ్మున సాగుట ముప్పుగూర్చు.

౬

సకల మేవాడ దేశాన సంచరించి,
భావి సత్యము వనవీరు భ్రష్టనీతి
వివరముగఁ జెప్పఁదగును, వివేకవంతు
లాలకించిన శుభముల నందఁగలరు.

౭

వలంతి మన్నీలు తనకు సేవలు ఘటింప,
గర్వమున మిన్ను మన్నులు గానకుండ
బ్రజల కష్ట పరంపరం బాలుగొనక,
తన విలాసమ్మునం గదా తాండవించు!

౮

దుర్మదాంధుని సత్వర దునిమివైచి,
సాంగసృష్టి చిన్నకొమరుకు శాసన మొసర్చి
నేట రేపట నరుదెంచు నిశ్చయముగ
నని ప్రచారమ్ము సేయగా నాత్మం దలంచి——

౯

అరుణోదయశ్రీలు విరజిమ్ము ఫాల భా
గమున కుంకుమరేఖ కాంతిం జిలుక,
కాళికాదేవి భీకర రూపు వెల్వారు
నల కేల శూలమ్ము తళతళలీన,
కటిక తిమిరసమ్మర్ది విస్ఫూర్తి నోచి నా వపుః
ప్రభ లంధకారముం బారంద్రోల,
అజ్ఞాన దోషమ్ము నణంచి జ్ఞానము నిడు
గాయత్రి నా దివ్యకళలు వెలుగ,

దేవతా మోహనాకృతిఁ దీర్చి ధాత్రి
గ్రామ గత రథ్యలందుఁ దాఁ బ్రకటమయ్యె,
జనులు గనుగొని యాశ్చర్య చకితమతిని
వందనములు వెట్టె ధాత్రి బోధలను వినిరి.

౧౦

పావన మూర్తులార, సుమభావ విశిష్ట గుణాఢ్యులార, ధా
త్రీ వలయంబు త్యాగమయ దివ్య పథంబున నేలువాఁడెవో
భూవరుఁ, డట్టి ధీరుని ప్రభుత్వ మిట న్నెలకొల్పనుంటి దీ
క్షా విభవ ప్రసక్తిగొని, కావున మీరు గ్రహింపుఁడీ సుధల్.

౧౧

ప్రజలు తమ శక్తి నొసఁగి కర్పణ మొనర్ప
ప్రోగు గావించుకొనువాఁడు భూపుఁ డగును,
జనుల యభిలాష నేర్పడ్డ శాసకుండు
వారు వలదన్న తొలఁగును వాదముడిగి.

౧౨

తమ సుఖమ్మె ప్రధానమన్ ధరణీపతుల
శాసనము నందు ప్రజలకు సౌఖ్యమున్న
ప్రజల కష్టార్జితము వారి బాగుకొఱకు
వ్యయ మొనర్చెడు నృపుడు భాగ్యమున నొదవు.

౧౩

నరులకు శాంతి గూర్చు నరనాథుని నీతిని గూలఁద్రోసి యి
త్తరుణమునం దధర్మ పరతన్ వనవీరుఁడు రాజ్యలక్ష్మికిన్
వరుఁడయి శాసకుండగుట వాస్తవ మందున జేసి దేశ మి
క్కరువులు కాటకమ్ములకుఁ గారణమైనది గద్ద గూడుగా.

౧౪

కృషికులనుండి పన్నుగొని కేవల భోగముకై వ్యయించి దు
ర్విషయ విలాసియైన వనవీరుఁడు ప్రస్తుత శాసకుండు క
ల్మషగుణమూర్తి ధర్మవిధుల న్నెలవేర్చుట కల్లగాన ని
ర్విషయ మెఱింగి సాంగ పృథివీపతి పాలన సంస్మరింపుఁడీ.

౧౫

నాట కారంభ విధులందు నాందివోలె
భావి శుభముల కాశీస్సుఁ బలుకు కొఱకు
నా శుభాగమనంబు నిర్ణయము మీకు
నెల్ల విజయంబు కల్గుట కల్లగాదు.

౧౬

ఉదయసింహుఁడు బ్రతికియే యున్నవాఁడు
ధాత్రి వానిని గాపాడి దాచె మున్ను!
నేఁట చేపట నెలువడి నీతిరహిత
దుష్ట వనవీరుఁ బరిమార్చి తుష్టిగూర్చు.

౧౭

రాజు తొలంగు నప్పుడె యరాజకముల్ తలసూపు, స్వార్థులా
రాజులు, వారి జీవన పరంపరయా మన గీటురాయి, నిర్
వ్యాజ కృపా విశేషమునఁ బాలన సల్పుచు శత్రుసంఘు నీ
ఈ జయశీలియై ప్రజల శాంతికిఁ దోడ్పడువాఁడె రాజగున్.

౧౮

శ్రమలఁబడి నిత్య దుఃఖాలఁ గుములుచున్న
యీ చితోడ్రాష్ట్రమును బ్రోవ నేకలింగుఁ
డిదిగో! పంపఁగలండు తా నుదయసింహు
నేట జేపట గనుగొందు నిశ్చయమ్ము.

౧౯

ఈ విషయమ్ము పూర్వము మహీవలయానఁ బ్రతిధ్వనించుటన్
బావన చిత్తవృత్తిగల వారికి సంశయ మేలకల్గు? కా
నీ, విపరీత మానసుల నీతికి భీతి జనించి తత్తరం
పోవుచు గుప్తవార్త యని భూపతికిన్ వినిపించి రంతయున్.

౨౦

ప్రజ పరస్పర చర్చల నిజమెఱింగి
మన్నె భూపుల కావార్త విన్నవింప
వారు తత్పూర్వ మెఱిఁగిన వారుకాన
ధాత్రి సందేశమును విని తనిసిరంత.



దాసీపన్నా

నవమ పరిచ్ఛేదము

విప్లవోద్యోగము

౧

కమలమేరు నరేశుండు కాలమెఱిఁగి,
సకల భూపతులకు రహస్యముగ నుదయ
సింహు నజ్ఞాతవాస విశేషములను
దెలుప, వారలఁ బిలిపించి తీర్చె సభను.

౨

ధరణిపతులార, యిది మన
కరణీయము, దీనిఁ గూర్చి కావిఁక చర్చల్,
పరికించి యేకలింగే
శ్వరుఁడే విజయమ్ముఁ గూర్ప జరుగు శుభమ్ముల్!

౩

సంగ్రామ నృప కుమారున
కుం గ్రమ్మర రాజ్యమిచ్చి, కోరిక లారీ
తిం గ్రక్కున నెఱవేర్చి నె
డం గ్రూరులు [illegible] దాగుటలు ఘటియిల్లున్.

౪

వనవీరుఁ డెంతవాఁడో
యను భీతిం దలంకనేల? యతని బలం బె
ల్లను మనది కాదె నృప స
జ్జనులారా? యెఱుఁగవలదె సత్యము నింకన్!

౫

వాఁ డుదయసింహుఁ గని, మే
వాడకు వారసుఁడ వీవు, వాదం బేలా
నేఁడు కొను మనిన, సరికా
దా డాలును గత్తి చేతఁ దాల్తుము కడఁకన్.

౬

మన నీతియు, మన ధర్మము,
మన పూర్వాచార సరణి, మన పౌరుషముం
గనివిని, యరిమురి సైన్యాలు
వినుతింప లభించె; నిట్టి వేళలు లెండీ!

౭

సేనాధిపత్యమును నేఁ
బూనుదు, గాదన్న మీరు పూనుఁడు, లెండో
మానవ పతులారా! మీ
యానతిఁ దలఁదాల్తు సత్య మరయుఁడు వేగన్.

౮

విజయదశమి ప్రొద్దున మన
విజయ మొదవు, నుదయ సాంధ్యవేళకుఁ గోటం
బ్రజగూడి చుట్టు ముట్టుఁడు,
భుజ బలమే నాటి పర్వమును నుత్సవమా!

౯

ఉదయుండు మత్స్యపర్వల
సదపడి యున్నాఁడు కుశల పథమున నిట నా
సదనమున, భయము వలదిఁకఁ
గదనమునకు నవమి నాఁడు కదలుఁడు మీరల్.

౧౦

సోమరిపోతులు మేవార్
భూమీపతు లనెడు నింద పొలుపు నశింపన్,
గామారి సంతసం పడ
నీ మంగళ కృతికి సాయమీఁ జనుదెండీ.

౧౧

తలలే పూవులు, ప్రాణం
బులు కప్పుర, మొలుకు రక్తమే నైవేద్యం,
బిల పక్కెరము నివాళులు
సలుపుట జయలక్ష్మి యెల్ల జాతరలోనన్.

౧౨

న్యాయము మేవాడ భువిన్
మాయునె? యేనాటి కచటి మానవపతి య
న్యాయ మొనర్పడు, వానికి
ధ్యేయము సత్యైక నిష్ఠయే యన మనుఁడీ.

౧౩

ఒక మేవాడయె స్వేచ్ఛా
ప్రకృతిం దలయెత్తు మొగలు పాదుచ్ఛా యెదుటన్;
సకుటుంబ వీర ధర్మము
ప్రకటించుట రాజధర్మ భాగ్యము గాదే!

౧౪

ధారుణి సద్యశమ్ము సతతమ్మును నిల్పఁ దలంతు రేని, శ్రీ
ధారతులై పరార్థమున దర్పము జూపునెడన్ సిసోదియా
వీరుల శౌర్య ధర్మములు విశ్రుతమై యలరారు గాన, లెం
డో రణవీరులార, సమరోద్ధత సర్వ నిరంకుశ క్రియన్.

౧౫

ఇది యొక నిర్ణయంబు, వినుఁడీ వినిపించితి, దుర్గసీమ మి
మ్మెమరుకొనంగ నాటి కటకేఁ జనుదెంతు నృపాలులార, మీ
మదిని స్మరించి, నిష్కలుష మార్గమునం జరియించి, కీర్తి కా
స్పదమగు క్షత్రజీవన శుభంబులు పొందుఁడు శాశ్వతమ్ముగన్.

౧౬

అని, యుపదేశమున్ వినిచి, యాజ్ఞల నిచ్చుచునున్న వేళ న
య్యనుపమ గోష్ఠి నారయ స్వయంబుగఁ గాళిక వచ్చె నన్నటుల్,
వినయ గభీరయై యుదయు వెంబడి ధాత్రియు నేగుదేరఁ, గాం
చిన నృపకోటి శ్రద్ధమెయి చెతులు మోడ్చి నుతించె నీక్రియన్—

౧౭

త్వరపడి క్రోధ మోహ గురుతం బరికింపము, తొల్లి నిన్ను ని
ర్భర పరితృప్తితో, విమల భావముతో, సహజ ప్రసక్తితో,
బరిపరి భంగులం దలఁచి పాచితమే యొనరించి, నేటి నీ
కరుణకు నంజలించి, కలకాలము పూజలొనర్తు మా దృతిన్.

౧౮

తల్లి, నీ కరుణార్ద్ర జీవితము నుత్సాహంబుతో రాజమా
తల్లీక్షించిరి, రాజు లారసిరి, శ్రద్ధాభక్తి విశ్వాసముల్
కల్లోలంబున క్రుంగు రాజకులమున్ గాపాడి, హింసన్ సము
ద్యల్లీల న్నణఁగించినావు బలిగా నర్పించి నీ పుత్రునిన్!

౧౯

భారతదేశ పౌరుష శుభ ప్రపన్నమై ప్రతిభాగ్ర పాలనా
గౌరవమై నికృష్ట జన కంటకమై మహనీయ చిత్త సం
స్కారయుత స్వతంత్ర గుణసారము—పీఠము, దాని నేడు దీ
ఘారతి ధాత్రి, నిల్పితి విషాదము క్రుంగు విశిష్ట శోభతో!

౨౦

భూతకాలంబునం దింత పోలుపులేని
త్యాగమును జూపి, నిర్మ లౌదార్య దృష్టి
రాజకులమును రక్షించి, ప్రతిన నిల్పు
కొన్న పన్నాకు జయము చేకూరుగాత!

౨౧

ప్రణయమును నైర మనని సాంక్రామికములు;
ఱెప్ప పాటున ఘటియిల్లు ఱిమ్మఁగోలె
చేరి, మఱీ దూరమగునట్టి తీరువేరు;
సృష్టియం దిది యద్భుత చిత్రఘట్ట—!

౨౨

నిన్న వనవీరు తల నిడుకొన్న యట్టి
భూపు లీనాఁడు తల దీయఁ బూనినారు,
పూడిపోయిన సంగ్రాము భూప చరిత
పాచితముతో స్మరించెదు ప్రతిన యేల?



దాసీపన్నా

దశమ పరిచ్ఛేదము

పతిపంథి పతనము

౧

భీరు చిత్తాలఁ బౌసఁగించు శూరతలను,
తత్త్వ శూన్యుల హృదయాల దైవభక్తి
నింపు సత్కార్యములను వర్ణించి తెలుపు
భువన పర్వంబుగద శరన్నవ మహంబు!

౨

వీరుల గాథలన్ వినుచు, విశ్రుత శౌర్యము నాకళించు ని
స్తార విశిష్టతం దెలుపు సంస్కృతి సత్యము బోధసల్పు నా
చార పరంపరాగత విచారములం బ్రకటించు మానసో
ద్ధారకమౌ శరన్నవమి తత్త్వ మమోఘము భారతావనిన్!

౫

దాగియుండిన తనూ దారిద్ర్యమును దుల్చి
నూత్న తేజోరాశి నోమవలదె,
శత్రులం జెండాడు సమయముం బరికించి
యహిం దీప్తితోఁ గీర్తి నందవలదె,
వీరులు తముఁ బట్ట నేర నేటి కటన్న
కించనే తుదముట్టఁ ద్రుంచవలదె,
ప్రకృత యుద్ధమ్మునఁ బ్రాణముల్ గొని దుష్ట
వనవీరుఁ బరిమార్చు వలను వలదె,

అనుచు, మేవాడ నృపతు లయ్యాదవ నొరల
దూరియుండిన ఖడ్గాల త్రుప్పి దుల్చి,
రక్త చందనమున మహా రాజసముగ
బూజ సల్పిరి యావేశ పూర్ణులగుచు।

౬

పూజ లొనర్చి కాళికకుఁ బూవులతో హృదయాన నామె యు
త్తేజ పరాక్రమాకృతి నతి ప్రియమారఁగ సంస్మరించుచున్,
వాజులకున్ గజమ్ములకు వందనముల్ బొనరించి, దీక్షతో
రాజులు సేనల న్నడపి రాష్ట్రిపుఁ గేంద్రముఁ జుట్టి రొయ్యనన్.

౫

గజములును దురగంబులు కాలిబంట్లు
తమ ప్రయోజనమును దెల్పు సమయ మనుచు
నడక యొడుపున నెడఁదల కడఁకయందు
బలిమి నహామహా మికయని పర్వులెత్తు!

౬

నే నరికోటితో నెదిరి నెక్కొని యుద్ధమొనర్తు, పూర్వ మ
జ్ఞానమునన్ విలంబము నొనర్చితి, దానికిఁ బ్రాచితంబుగాఁ
బ్రాణములిత్తు గాన యరి ప్రాణములం గొననైన గొందునన్
బూనిక మన్నె భూపతులు పోయిరి స్పర్థలు పిక్కటిల్లగన్.

౭

రాజధానిని వేదధర్మము విశిష్ట
సత్కృతులు సన్నగిల్లెఁ బ్రోత్సహాన లేమి,
అటనటం గానఁబడు క్షత్రియ ప్రభావ
సంస్కృతిని వనపీరుఁడు సాగనీడు.

౮

నవమి నాటిరాత్రి, ప్రవిమల మానసుల్
విప్రబృందము వనవీరు నరసి,
రాజరాజ! దశమి రాజ్యమ్మునకు శోభ
గాన నాచరింప గడఁగవలయు.

౯

పీఠమున ఖడ్గపూజ గావించి, పూర్వ
విధులఁ జరిపింపవలయు, నీ విజయదశమి
క్షత్రజాతికి నెల్ల నుత్సాహ శౌర్య
పథము, స్మరణకుఁ దెచ్చు నిప్పర్వదినము!

౧౦

అను పలుకు విజ్ఞులను గని,
మనమున సంకోచముడిగి మహార్ఘ్యము దోపఁగ
వనవీరుఁ డిట్లు వినిచెను
దన హృద్గతరక్తిఁ బరమ ధర్మంబనుచున్ —

౧౧

విజయదశమి నాఁడు వేశ్యలతో గానమ్ము
నృత్యములను జరుపు నేర్పవలయు,
పర్వమున వినోద గర్వముం బ్రకటించి
భోగ యోగముద్రఁ బొదలవలయు.

౧౨

నా రాజ్యంబున ఖడ్గపూజలకు స్థానంబింతయున్ లేదు, నా
పేరున్ విన్నినమాత్ర శాత్రవులు కంపింత్రింతకుం జిత్పురీ
పౌరు ల్మన్నె నృపాలురు న్విజయగర్వస్ఫూర్తి నిప్పర్వ హృ
ద్ద్వారంబుల్ దెఱపించి హాయిగ వినోద ప్రేమలం దేలుఁడీ!

౧౩

ఇత్తఱి రాగ భోగముల కిచ్చితి నాజ్ఞ, గ్రహింపుఁ డీరుమీ
కత్తులకుం గటార్లకు నకారణ పూజ లొనర్పనేల? మీ
చిత్తము నృత్యగానముల చేవ నెఱుంగుటమేలు, నేడు సం
పత్తిని ధారవోసి సుర వైభవముం జవిచూడుఁ డింతకున్.

౧౪

తఱి యెఱిఁగి పలికి, యట్టుల
బిరబిర తన సేవకులను బిలిచి, విలువయా
సుర సటుకుం గొని తెమ్మని
కరమధికము త్రాగి త్రేన్చి, గట్టున మఱలన్.

౧౫

ఆటపాటలతో రాత్రియంత గడపి,
యుత్సవానందమును బొందు నూహయొదవె,
సందఱము గూడి యానంద మనుభవింత
మిప్పుడు; నాయాజ్ఞ వేశ్యల నిటకుఁ దెండు.

౧౬

వినిసంతం బరువెత్తి దాసజన మా వేశ్యాసమూహమ్ముఁ దె
చ్చిన, సంతోషముతోఁ బురస్కృతుల నిచ్చెన్ వారికప్పట్ల, వా
ర్తను విన్పించెను మీరు నాయెదుట రాధాకృష్ణ వేషమ్ములం
గొని నృత్యం బొనరింపఁగాఁ దగును సంకోచంబు మానం దగున్.

౧౭

తెలతెల పోవంగ జుక్కలు,
తెలవారెడు దనుక హృదయ తృష్ణలు దీరన్
గల గానము విన్పించుచు
సలలిత నృత్యములు మీరు సలుపుడు రక్తిన్.

౧౮

వినిరి వనవీరు నాజ్ఞ నవ్వోశ్య లప్పుడే,
దిద్దికొన్నారు వేషముల్ ముద్దులొలుక,
రంగమున కేగుదెంచి హర్ష ప్రసన్న
గాత్రలై నృత్య మొనరింప గడఁగినారు.

౧౯

ఒలికించినాఁడేమొ తలఁపుఁ దియ్యఁదనంబు,
తలలూపు లాస్య శోభలు ఘటిల్లెఁ!
జిలికించినాఁడేమొ వలపు వంశి రవమ్ము,
గానమ్ములో జీవకళలు దోఁచెఁ!
దిలకించినాఁడేమొ కలికి చూపుల తోడ,
సభను రక్తిప్రభల్ చవుకళించెఁ!
బలికించినాఁడేమొ పలుకు వెలందికో,
సాహిత్యమున సుధల్ జాలువారెఁ!

జగతి వైష్ణవమాయా ప్రచార మిట్టి
దనుచు శైవుల కెఱిఁగించు మనసుకలిగి,
బాలకృష్ణులు చూపిరి లీలలనఁగ,
వేషగత నృత్త వేశ్యల విధముదోఁచు.

౨౦

బాధక భావిని గుర్తెఱుంగకయ దర్పంబొప్ప భాషించి, తా
రాధాకృష్ణుల నృత్యగాన పరిషద్రాజమ్ము నీక్షించి, దు
ర్బోధానంద నితాంతముగ్ధ వనపీరుం డాత్మ సంతృప్తి నా
రా ధన్యుండ నటంచుఁ బల్కనెడ ఘోరంబయ్యె నొక్కమ్మడిన్.

౨౧

చంపుం డల్లదె దుష్ట రాక్షసుని, వేశ్యాలోలునిఁ ధూర్తతం
గొంపల్గాల్చు దురాత్ములం బుణికి ప్రోగుంజేసియున్నాఁడు హా
రి ంపఁజొచ్చెఁ బ్రజా విపత్తిగని దర్శింపండు న్యాయంబు యో
చింపం డార్య పథంబు ధర్మ సమదృష్టిం జూడఁ డంతఃపురిన్.

౨౨

పడుపుగత్తెలతో సురాపాన పరత
నుండు నీ క్రూరు బంధించి, దండనమ్ము
త్వరగ విధియింపుఁడని ప్రజ సరభసముగఁ
గేకలిడి గోల పెల్లు సాగింపఁజొచ్చె.

౭౩

భోగాల మేడలో రాగాల గోలలో

నిద్రలో మునిఁగెడు నీటుకాఁడు,

మిత్ర ప్రశంసకు శ్రోత్రతా స్ఫురణకుఁ

గడు గర్వమందెడు పడుచువాఁడు,

పరదాల మధ్యలో సరదాల జాలులో

హర్షించి తిరుగాడు హాసుకాఁడు,

భ్రమరంబుగతి మనోభ్రమ నన్యకాంతల

వలపింప మలపించు వన్నెకాఁడు,

తనకు జగమున సాటిలేరని తలంచి,

వెనుక ముందు లెఱుఁగని వేటకాఁడు

విధి వశుండయి యస్వనవీరుఁ డప్పుడు

రాజసేనలకుం జిక్కె నోజదరిగి।

౭౪

వైరివీరులు తనుజుట్టి భ్రాంతి గొలుప,

పారిపోవఁగ నుంకించె; వానిఁజంప

ఖడ్గమెత్తిన కమలమేర్కాంతునరసి

శాంతమో ప్రభు యని ధాత్రి సంజ్ఞ చేసె.

౨౫

ధాత్రి విజయమ్మునకు స్వాగతమ్ము దెలుపఁ
గరములం జాచి యాశిష స్ఫురణదోపఁ,
జీకటుల దుంపదెంచి విశేషరక్తి
భాస్కరుం డొప్పె పూర్వాద్రిఁ బ్రభవ మందె!



దాసీ పన్నా

ఏకాదశ పరిచ్ఛేదము

క్షమా వైభవము

౧

ఆర్య మీ యేకలింగ సింహాసనంబు,
ఎఱుఁగుఁడన్యుల శాసన జరుగదిచట,
దీనికై ప్రాకులాడి మీ ప్రాణమేల
కోలుపోదురు శత్రు భూపాలులార?

౨

ఆసన శ్రేణికెల్ల సింహాసనమిది!
విధియె గగ్గోలువడు దీని విధి గణించి,
దీని రక్షింప మేవాడ ధీరవర్యు
లను సుమార్చన జరిపినా రనవరతము!

౩

సింహస్వప్నము శత్రురాజులకుఁ గూర్చెన్, వారి దుర్వారులన్
సంహారంబొనరించె, నిత్య యశమున్ స్థాపించుచున్ రక్షకై
సింహ స్థైర్యులఁబిల్చి సంగర కళా శ్రీలం గడు న్నేర్పుఁ, దా
సింహ శ్రీయుతుగాని ప్రముక్కిడులతో స్నేహంబు గాంక్షించునే!

౪

ఏకలింగుని సన్నిధి మోకరించి
ప్రతిన గావించి యాడినబాస నిల్ప,
స్ఫూర్తితో వీరు లసువుల బలినొసంగి
దీని గాపాడినారు హృద్దీప్తి వెల్గ!

౫

క్షత్రియజాతి గౌరవము శాశ్వతమై వెలుగ, న్సిసోదియా
ధాత్రి పథ ప్రతిష్ఠలు సదా మధురస్మృతియై చెలంగు, సు
స్తోత్రములంది నిత్య పరితుష్టి ఘటించెడు సింహపీఠి, స
ర్వత్ర సుమార్చనా ప్రథమ భాగ్యమునన్ విలసిల్లు గావుతన్.

౬

వనవీరు దౌష్ట్యముంగని భావి చింతతో
సంగ్రామ వంశ రక్షణ మొనర్చి
హృదయభూమిని ద్యాగ ఖిన్నమడింపఁగఁ జేసి
గడుపుఁ బంటను బలిగా నొసంగి,

నరపతుల్ శరణంబు కరవన నుదయసిం
హుని భిల్లదొరకు నర్పణ మొసంగి,
ధరణీపతుల నొక్కదారికి రప్పించి
వీర పౌరుష బోధలార వినిచి,

కుటిల శత్రుల మొదలంటఁ గూలద్రోసి,
పరమ ధర్మంబు నెఱవేర్చి భక్తిఁ దెల్పి,
పన్న ధాత్రీమతల్లి నీప్రజ్ఞ నిలిపె
నౌర! మేవాడ దివ్య సింహాసనంబ!

౭

సత్య విశిష్ట శాసనలఁ జాగిన యాప్రజ విస్మరింప దా
నిత్య యశస్కుఁడైన యువనీపతి; నన్యుఁడు వాని రాజ్య మహా
ధత్యముతో హరించి నృప ధర్మము దప్పి చరించునేని, య
ప్రత్యయ బుద్ధిఁ జూచి ప్రతిభం బడగొట్టు ప్రయత్న శూరతన్.

౮

పన్నాధాత్రి పునీత చేతన యుతవ్యాఖ్యాన మాద్యంతమున్
విన్నా, రందలి భావముల్ నిజ మనోవీథిన్ విచారించి, పే
ర్కొన్నా రవ్యయ సత్యదీక్ష, వనవీరుం జంప నుద్రిక్తులై
మన్నీలుం బ్రజ లేకమై ప్రబల భీష్మ ప్రతిజ్ఞలగ జాటుచున్.

౯

మన్నె భూపులు పన్నా మహోన్నతులను
వరుస వర్ణింప విన్న మేవాడప్రజలు,
జయజయ ధ్వానముల పెల్లు చదలు ప్రాక
యొక్కమారుగఁ జలిపిరి పిక్కటిలఁగ.

౧౦

ఆరసి మాకుటుంబ కలహమ్ములఁ బూర్వమె యూహచేసి, మా
సారమెఱింగి రాజుల విచారములం బరికించి, భిల్లులీ
తీరున గారవింప గురితించిన ధాత్రికె జోతలు న్నమ
స్కారము లేమొనర్తుమను కర్షకు లయ్యెడ గూడి రోపికన్.

౧౧

యుగము దాటిన నేమాయెఁ బ్రగతినంది
యామె మాతృత త్యాగమయాత్మ సతము
మానవత కింత నిర్మల మమతనేర్పె,
దేహ ముడిగియు నామె హృద్దీపమగును.

౧౨

మద వనవీర మానసిక మత్సరతం దలపోసి, జీవన
ప్రసవ గురుస్వాత్రి సేవల పరంపరలన్ స్మరియించి, రాజ్య సం
పదను గుమారు భిల్లదొర పావన సేనలగాంచి హర్షమై,
యుదయుసి గన్నతల్లి సమయోన్నత సమ్రత దెల్పె నీక్రియన్:—

౧౩

భారతభూమిఁ బుట్టిన కృపావతులం బరికించి, వారి లే
తీరున సేవల న్సలిపి, తృప్తివహించిరొ గాంచి, రాజులా
రా! రవిచంద్రు లా విమలరాములనే గుఱిగా గ్రహించుచు
న్నా రిది త్యాగభూమిగ ననంత ముఖమ్ముల నాలకింపుఁడీ.

౧౪

వారి మహనీయ సేవా
భారముఁ దలఁదాల్చి, సతత పావన బుద్ధిన్
వీర బిరుదముల నొసఁగుచు,
గౌరవమును రాజసభను గావింపుఁ డికన్.

౧౫

పారములేని చిత్తగత భారములన్ భరియించి, నూత్న సం
స్కారము తేఁదలంచి, తమ సత్వములం బ్రకటించి ధర్మ దో
స్సార ముఖాగ్ర మార్గముల సాయమొనర్చిన మా సిసోదియా
వీరుల కంజలింతు వనవీరుని బట్టిన యుక్తి శక్తికిన్.

౧౬

వీరపథాన దుష్ట వనవీరుని బందినొనర్చి, శాత్రవ
క్రూరత నష్ట దేశజుల కూర్మికిఁ బాత్రములౌ విశిష్ట సం
స్కారము గన్నరాజ పరిష న్నృపులార! యమాత్యులార! సీ
తా రమణాగ్ర భక్తి గుణతత్పరులార! వినుండు నా మొరన్.

౧౭

ఏకలింగుని గూర్చిన యీ తపమ్ము
సఫలమయ్యెను, మనజన్మ సార్థకమ్ము!
ప్రకృత మభిషేక సుఖమును బడయు కొఱకు
నేడు వనవీరుఁ బ్రోచి మన్నింపుఁడయ్య!

౧౮

గడచిన భీకర ప్రళయ గాథను నే స్మరియింతునేని మీ
యెడఁదను నాయెడంద జనియించును రోష విషాగ్ని దానిలోఁ
బడి వనవీర వంశమగు భస్మము; విస్మయమున్నె యట్టి దే
ర్పడుట మహోత్సవమ్మునకు భంగము మీరు తలంపుఁడాత్మలన్.

౧౯

ఈ శుభవేళలం దభయమిచ్చుట క్షత్రియ సాంప్రదాయ మా
యాశయమున్ గ్రహించి, కరుణాబ్ధులు మీరు క్షమార్ద్రబుద్ధి నా
వేశముఁ జూపకున్న వనవీరుని ప్రాణముదక్కు, మీ సమా
వేశము ప్రాణదాన గుణ విశ్రుతమై జయమై యమోఘమౌ!

౨౦

ద్రోహికి రక్షగూర్చుట, విరోధికి మేలు ఘటించుకన్న ఘో
రాహికిఁ బాలుపోసి గృహమందున బెంచుట మంచిదన్న, మీ
యూహ పురాణసత్యము, ప్రభూత్తములార! యెఱుంగుదున్నను
త్సాహము ప్రాణదానమగు దాని నొసంగుఁడు ధాత్రి తృప్తికై.

౨౧

సమయమని యేకలింగుఁడే సర్వమయుఁడె
నేడు పలికించు నానోట నిశ్చయముగ,
క్రూర మానసు వనవీరు మీరు ప్రోచి
మన కుటుంబ విరోధము న్మాన్పుఁడయ్య!

౨౨

దాడి యొనర్చి శత్రువుల దర్పము తోత్రపు వల్లెవేయుచున్
వీడు విరోధముం దొడిగి, వెండియుఁ గ్రౌర్యమొనర్చు నన్నుఁ జి
త్రోడును దాటుచుంచు వినుతున్ భయమేటికి? రామరక్ష యే
కీడును మూడనీయను సుఖింపుఁడు నేనిట పూటనయ్యెదన్.

౨౩

శత్రువు పోరిలో తనవశం వదుఁడోనెడ ఖడ్గధారకుం
బాత్రునొనర్చి, వాని పరిపాలన మంతమొనర్చికాని, యే
క్షత్రియుఁ డాత్మ తృప్తిఁగొనఁ జాలఁ, దెలుంగుడు నేను నేటికి
ధాత్రి మనంబున న్నెనరు దాల్చెనె, హింస కుపక్రమించునే?

౨౪

ఇదియొక భీకర ప్రళయ హేతువుగాఁ బరిణామ మందియు
న్మదభరవృత్తి దేశమును నాశమొనర్పఁగఁ బూనునంచు, ని
ప్పుడన మదంతరంగమున భావి భయం బుదయించు చున్నదో
యుదయుని మిత్రులార! మన యున్నతిఁ జూప క్షమింపుఁ డీతనిన్.

౭౫

ఈ యభిషేక మంగళము నే యపవిత్రమొనర్చు కూర్ర దీ
క్షాయుగ నీతి నేడు తొలఁగ, స్వనవీరు సమగ్రహించుటే
ధ్యేయము నాకు, మీరు ప్రకృతిం గురితింపుఁడు, వీనిఁ జంపినన్
మాయునె క్రోధ దాన నవమానము క్షత్రియ జాతికేగదా!

౭౬

బయలఁ గ్రమ్మంత్ర ముగ్ధ సర్పముల భాతి
ప్రజలు ప్రభువులు భటులు సేవకులు స్త్రీలు
ప్రబల నిశ్చేష్ట వాటింప, బారఁజూచి
ధాత్రి భక్తుఁడు పల్కెఁ గృతజ్ఞతలిటు:—

౭౭

నే డయూచితముగ దాది నేర్పినట్టి
శాంత్యహింసల పాఠముల్ శాశ్వతముగ
భారతావని సర్వత్ర వరలుగాత
జగతి కీ త్యాగ మాదర్శ చరితయగుత!

౭౮

ప్రతిహింసా కుటిల ప్రవాహములు కౌదర్థాయి జృంభింప, ని
శ్చిత దృక్ఖడ్గ కరాళ ధార విరచించెం గ్రోధ మప్పట్లు; శా
శ్వత శాంతిప్రద గానము న్వినిచి, విశ్వస్తుత్య పన్నార్ద్ర మా
తృత తద్ధారకు నాకగూర్చినది మందీభూతమై నిల్వఁగన్.

౨౯

భారత గాథలో హృదయభారముఁ గూర్చిన ద్రోణపుత్రు దు
ర్వార యశోవిశాలయగు ద్రౌపది మున్ క్షమియించినట్లు, హృ
త్కారుణికత్వముం దెలుపఁగా వనవీరు క్షమించి, నేటి మా
భారతధాత్రి నేలిన కృపామతి ధాత్రియె ధన్య యయ్యెఁబో.

౩౦

న్యాయప్రేమ పురస్కరించుకొని పన్నాధాత్రి యిప్పట్ల మా
హేయస్వార్థము లంతరింప గుటితో నీ త్యాగమున్ సల్పె, న
న్యాయార్థీ వనవీర! యామె సుతు ప్రాణాల్గొన్న దుష్టాత్మ, నీ
శ్రేయంబే తలపోసి ప్రాణములు పోసె న్నీకు నిప్పట్టునన్!

౩౧

ధాత్రి యానతి మాకుఁ బవిత్రమగుట,
శ్లాఘ మొగ్గితి మేము విశేషభక్తి;
దాన మృత్యువు వరియించు దానవుండు
బ్రదికి జీవము నిప్పట్లఁ బడయుగాత.

౩౨

ఆశీర్వాద పరంపరం జనిత హర్షామోద బుద్ధిన్ సమ
జ్యా శూరుల్ విన, వారొనర్చిన మహాత్యాగమ్ము వర్ణించి,
న్నా శీల ప్రభుభక్తి యుక్తిని మహానందాన భూషించె నా
వేశోత్సాహత రాజమాత సుతు పృథ్వీనాథు దీవించుచున్!



దాసీపన్నా

ద్వాదశ పరిచ్ఛేదము

విజయ కేతువు

౧

తూరుపు కొండ నెత్తములతో సమరంబొనరించి, విక్రమ
స్ఫురతఁ జూప, నాక్రమణ సల్పిన గాథ తమస్సమాజమున్
క్రూర విభుండు భాస్కరుని ఘోటక పంక్తి ఖురప్రహార భూ
మీ రజముం గనుంగొని గమించెఁ బిరుందకు నాత్మసేనతో!

౨

ఆకాశ దీపమ్ము లార్పించి నిజకర
స్పర్శచే భూతాళి భయము మాన్చి,
విక్రమ క్రమ కళా సక్రమ ప్రకటనన్
సకల కర్మములకు సాక్ష్యమొసఁగి

సోమరిపోతుల నీమముం బాటించు
తిర్యగ్జడంబుల తిక్కదీర్చి,
పూవుగుత్తుల మీదఁ దావిక్రోవుల మీదఁ
బ్రాభవంబగు ముద్ర పదిల పఱచి,

దీర్ఘ నిస్పృహత నణంచి, దీప్తి విసరి,
తలకొను రవమ్ముతోఁ బక్షి కలకలముల
నాటపాటలఁ బ్రణయార్ద్ర నాటకముల
భానుఁ డావిష్కరించె సంభ్రమముతోడ!

3

వేటల దాటి ప్రాణముల భీతి ఘటిల్లుచు దాఁగి పోయియుచుం,
గోటల దాటి మేడలను గోడల వాడలఁ జొచ్చులేమి నా
ఖేట మొనర్చు సూర్యకర కీలల తాపము నాప నోపకన్
వీటికి దూరమేగి యటవిం జొరఁబాఱెఁ దమిస్ర భూతముల్.

౪

కలకల నాదముల్ దెసలఁ గ్రమ్మెను, చిన్నలు పెద్దలుం గుతూ
హాలమున రాజమందిరము నారయఁ బర్విడి వచ్చి, పూర్వ వా
ర్తలు విని హర్ష మంది, నిజ తన్మయతం బ్రకటింప, నయ్యెడన్
బలికిరి ధాత్రిమాతకు శుభం బగుతన్ జయమంచు గట్టిగన్.

౫

ండితకోటి యొక్కయొషం, బావన విప్ర సమూహా మొక్కషౌ, కుంతల నాథు లొక్కయెడ మాన్య జనంబులు ప్రాభవంబు నే గొంటెడం గూడి, రాజ భవనోపరిభాగ విరాజమాన రు ష్మండల చండ దీధితి యనంతత వర్ణనసల్పి రీ క్రియన్:—

౬

ాత్రీయ ప్రభ లార్య భూ భువన సంచారంబు గావింప, హృ త్కీర్తిం గాంచిన వీరదిక్కు వలయాత్ముల్ ప్రేమ స ర్తింప, నా ా తంత్రాధిప దివ్య పాలనల కానందంబు దీపింప, వి ఖ్యాత శ్రీ లరులన్ హరింప విజయ తుష్మా కేతు వేపారెడున్!

౭

లంకాధిపతిని నిశ్శంకమైం జంపిన
　　కీర్తి నాదేనన్న మూర్తిదోప,
రక్త బీజోత్పన్న రాక్షసేంద్రుల్లం ద్రుంచు
　　ప్రకృతి నాదేనన్న ప్రకృతి జూప,
నిక్ష్వాకువంశ రాజ్యేందిరా సౌభాగ్య
　　మర్యాద నాదన్న మమత దెలుప,
శత్రు సంహార హృన్మిత్ర సంతోష ణా
　　దరణ నాదేనన్న తరము నిలుప,